


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :59 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 23 -అక్టోంబర్- 2025

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. తమిళనాడు, దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్




- ★ కడలూరులో భారీ వర్షాలకు ఇల్లు కూలి ఇద్దరు మహిళల మృతి
- ★ సహాయక చర్యలపై సీఎం స్టాలిన్ సమీక్ష, ప్రత్యేక అధికారుల నియామకం

తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో

## బిహార్ ఎన్నికల్లో మోదం- ఖేదం: గుట్టగా చక్కబెట్టుకున్న ఎన్‌డీఏ

8 అసెంబ్లీ సీట్లలో మహా కూటమిలోని మిత్రపక్షాల ఢీ

243 స్థానాలకుగానూ 254 చోట్ల విపక్ష కూటమి పోటీ

అంతర్గత ఘర్షణలతో గుల్లబారుతున్న విపక్ష కూటమి




ఢిల్లి : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 255 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపామని విపక్ష ఇండియా (మహా గఠ్?బంధన్) కూటమి ప్రకటించింది. అంటే 12 సీట్లలో విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటున్నాయి. వీటిలో కేవలం 4 చోట్ల మిత్రపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉంది. ఈ నాలుగు సీట్లలో స్నేహపూర్వక పోటీకి సిద్ధమవుతున్నాయి. దీంతో 8 సీట్లలో మహాకూటమి పార్టీలు తలపడం ఖాయమైంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికకు ఇదే దర్పనమని రాజకీయ పండితులు అంటున్నారు. పలుచోట్ల కాంగ్రెస్-సీపీఐ, కాంగ్రెస్-ఆర్‌జేడీ అభ్యర్థులు తలపడుతున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ నుంచి బరిలోకి దిగిన నలుగురు అభ్యర్థులు చివరి నిమిషంలో నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఈ పరిణామం ఆయనకు పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు అధికార ఎన్‌డీఏ కూటమి రెబల్స్‌తో నామినేషన్లు విత్‌డ్రా చేయించింది. తద్వారా కూటమిలోని పార్టీల నడుమ ఓట్ల చీలిక జరగకుండా జాగ్రత్తపడింది. ఈనేపథ్యంలో ఎన్నికల సంగ్రామంలో ఏ కూటమి ముందంజలో నిలిచింది? అసమ్మతిని ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఎలా హ్యాండిల్ చేశారు? మిగతా..2లో

## భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం
# ఖరారుకు రంగం సిద్ధం

- భారత ఉత్పత్తులపై 50 శాతం నుంచి 15 శాతానికి సుంకాలు తగ్గించే అవకాశం
- ఇంధనం, వ్యవసాయ రంగాలే ఈ ఒప్పందంలో కీలకం
- రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గించుకోనున్న భారత్
- ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్‌లో కీలక చర్చలు



ఢిల్లి : భారత్, అమెరికా మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే భారత ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను 50 శాతం నుంచి 15-16 శాతానికి తగ్గించే అవకాశం ఉందని 'మింట్' పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే, ఇంధనం, వ్యవసాయ రంగాలే కీలకంగా ఉన్న ఈ ఒప్పందంలో మిగతా..2లో

## గాలి మాటలతో ఇంకెంత కాలం
# మోసం చేస్తవ్ రేవంత్ రెడ్డి




- ★ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలు ఘనం.. ఆచరణ శూన్యం అని గాలి మాటలతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తవు రేవంత్ రెడ్డి?
- ★ కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం,

## తెలంగాణ కేబినెట్ సమావేశం..
# కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం..

- కాళేశ్వరం ప్రాజెక్టు, ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, ఎస్ఆర్ఎస్‌పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర రెడ్డి పేరుకు ఆమోదం,
- కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు నీటి పారుదల ప్రాజెక్టులపై కేబినెట్ చర్చించనుంది.



హైదరాబాద్: గురువారం నాడు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ అవ్వనుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల రిపోర్ట్ ప్రభుత్వానికి చేరింది. కేబినెట్ ఈ నివేదికపై చర్చించి బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై సమాలోచనలు జరపనుంది. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మిగతా..2లో

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



- భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష
- రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచన

హైదరాబాద్: ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తెలంగాణ

## ఒలింపిక్ హీరో నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదా

జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రాకు గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదా

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా లాంఛనాల ప్రదానం

పట్టుదల, దేశభక్తికి నీరజ్ నిలువుటద్దం అని కొనియాడిన రాజ్‌నాథ్




ఢిల్లి : భారత జావెలిన్ సంచలనం, రెండుసార్లు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. ఆయనకు భారత ప్రాదేశిక సైన్యంలో (టెరిటోరియల్ ఆర్మీ) గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను ప్రదానం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ లాంఛనాన్ని పూర్తి చేసి, నీరజ్ భుజంపై గౌరవ చిహ్నాలను అలంకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. నీరజ్ చోప్రా పట్టుదల, దేశభక్తి, నిబద్ధతకు నిలువుటద్దం వంటి వారని కొనియాడారు.

## ప్రాణాలు తీసిన పిడుగులు - పొలంలో పనిచేస్తూ ముగ్గురు మహిళలు మృతి

రాష్ట్రంలో కలకలం రేపిన

ముగ్గురు మహిళ కూలీలు మృతి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పిడుగుపాటుకు

గురై ముగ్గురు మహిళ కూలీలు మృతి



పొట్టకూటి కోసం పొలం పనికి వెళ్లిన మహిళ కూలీలు పిడుగుపాటుకు గురై మృతి చెందిన ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది.?? ఉమ్మడి గుంటూరు జిల్లాలో పిడుగుపాటుకు ముగ్గురు చనిపోయారు. గుంటూరు జిల్లా పొన్నూరు శివారులోని ఇటకంపాడురోడ్డు వద్ద పిడుగుపడింది. వరి పొలంలో పనులు చేస్తున్న ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతిచెందారు. మిగతా..2లో

# ఉక్కుపాదంతో అణచివేస్తాం..
## తుని ఘటనపై మంత్రి లోకేశ్..

- తుని సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని మంత్రి లోకేశ్ తెలిపారు.
- ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.




అమరావతి, అక్టోబర్ 22: కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. బాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. మిగతా..2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు కోదండరాం మద్దతు
# కోరిన టీపీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్

జూబ్లీ హిల్స్ ఎన్నికలో కాంగ్రెస్?మద్దతు ఇవ్వాలని కోరుతూ టీపీసీసీ చీఫ్?మహేష్?కుమార్?గౌడ్?తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మహేష్?కుమార్ గౌడ్ ?హైదరాబాద్ ?నాంపల్లి లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మహేష్?కుమార్?గౌడ్? మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ నిరంకుశ పాలన విముక్తి కోసం 2023 లో మేమెంత కలిసి పోరాడమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారి సహకారం మరచిపోలేనిదని, ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండ రామ్ సలహాలు సూచనలు విలువైనవన్నారు. కోదండరాం ఆయన పార్టీ తమ పార్టీకి, ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉన్నారని, ప్రస్తుతం జరుగుతున్న జూబ్లీహిల్స్?ఎన్నికల్లో వారి సంపూర్ణ మద్దతు కావాలని కోరామని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉండి స్థానికుడైన యువకుడు నవీన్?యాదవ్?విజయానికి జన సమితి పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశామన్నారు.

ఆస్ట్రేలియా యూనివర్సిటీ 'ఆర్ఎంఐటీ'తో ఎల్‌వోఐ కుదుర్చుకున్న తెలంగాణ

ఇప్పటికే సీపీఐ, ఎంఐఎం, సీపీఎం పార్టీలు




మద్దతు ప్రకటించాయని, తెలంగాణ జన సమితి కూడా నవీన్ యాదవ్?కి మద్దతు ఇవ్వాలని కోరినట్లుగా మహేష్?కుమార్?గౌడ్?తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, మిత్ర పక్షాల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, వచ్చే కార్పొరేషన్ జాబితాలో మిత్రపక్షాలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకుంటామన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి బండి సంజయ్ సంజయ్ ఏం మాట్లాడుతున్నారో అర్థమవుతుందా అని మహేష్?కుమార్?గౌడ్? ప్రశ్నించారు. ఆ స్థాయి వ్యక్తి నోటికొచ్చింది మాట్లాడటం విచారకరమని, మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్ రాజేసి లబ్ధి పొందాలని బీజేపీ నేతల పన్నాగమన్నారు.

## మొదటి పేజి తరువాయి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు కోదండరాం మద్దతు కోరిన టీపీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్

బీజేపీ నేతలకు పొద్దున లేస్తే దేవుళ్లు, కులాలు, మతాలు కాకుండా యువతకు ఉపాధిపై మాట్లాడాలని మహేష్?కుమార్ గౌడ్?సూచించారు. ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాలని, దేశ భవిష్యత్తు ఆలోచన చేయకుండా యువతకు రెచ్చగొట్టే మాటలు చెప్పొద్దని ఆయన బండి సంజయ్ కి హితవు పలికారు.

విద్యుత్ చట్టాన్ని సవరించడం సమంజసం కాదు: బీవీ రాఘవులు

తెలంగాణ ఉద్యమకారులకు, నిరుద్యోగుల పై దృష్టి సారించాలి : కోదండరాం

కాంగ్రెస్?కు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ చీఫ్?తమకు లేఖ రాశారని, స్వయంగా వచ్చి కలిశారని దీనిపై త్వరలోనే పార్టీలో చర్చించి నిర్ణయం చెప్తామని కోదండరాం తెలిపారు. తమ వైపు నుంచి ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఈ సమావేశంలో చేశామని తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని వారు ఆరాటపడుతున్నారని ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. నిరుద్యోగులు కూడా ఉద్యోగ కల్పన కోసం ఎదురు చూస్తున్నారని, వేగంగా కార్యాచరణను ప్రభుత్వం చేపట్టాలని కోదండరాం చెప్పారు. రానున్న ఎన్నికల్లో మిత్రపక్షాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తామని, కొన్ని సీట్లు అడుగుతున్నామని, జాబితా కూడా ఇస్తామని ఆయన తెలిపారు.

### ఒలింపిక్ హీరో నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

క్రీడారంగంలో ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని, ఆయన క్రీడాకారులకు, సైనిక దళాలకు ఒకేలా స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు, నీరజ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న రాజ్‌పుతానా రైఫిల్స్‌లో నాయబ్ సుబేదార్‌గా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తూనే దేశానికి సేవ చేస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన ఆయన, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఆయన స్వర్ణ పతకాలు సాధించారు. దేశానికి ఆయన అందించిన సేవలు, క్రీడల్లో సాధించిన విజయాలకు గుర్తింపుగా.. నీరజ్ చోప్రాకు ఈ గౌరవ హోదాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది ఏప్రిల్ 16నే ఆమోదించారు. దీనికి సంబంధించిన అధికారిక కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. నీరజ్ చోప్రా ఇప్పటికే పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో పాటు పరమ విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం వంటి సైనిక పురస్కారాలను కూడా అందుకున్నారు.

### ఉక్కుపాదంతో అణచివేస్తాం.. తుని ఘటనపై మంత్రి లోకేశ్..

స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

### భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు రంగం సిద్ధం

భాగంగా భారత్.. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను క్రమంగా తగ్గించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్‌లో సంభాషించారు. ఈ సంభాషణలో ప్రధానంగా వాణిజ్యం, ఇంధన అంశాలపై చర్చించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని మోదీ కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు ధ్రువీకరించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అయితే, చర్చించిన అంశాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ఉగ్రవాదంపై రెండు దేశాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా, జన్యుమార్పిడి చేయని అమెరికా మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులకు భారత్ అనుమతించే అవకాశం ఉందని సమాచారం. సుంకాలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చని తెలుస్తోంది. ఈ నెలలో జరగనున్న ఆసియాన్ సదస్సులోనే ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తుది ప్రకటన వెలువడవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ విషయంపై వ్యాఖ్యానించేందుకు భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్ హౌస్ వెంటనే స్పందించలేదు.

### గల్ఫ్ ప్రవాసులకు అండగా 'ప్రవాసాంధ్ర భరోసా'.. దుబాయ్‌లో సీఎం చంద్రబాబు

పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్ర మహిళలు కూడా తరలివచ్చి స్వాగతం పలకడం విశేషం. ఈ సందర్భంగా టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రవాసాంధ్ర భరోసా పథకం ఆపదలో ఉన్న ప్రవాసీ కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కష్టకాలంలో వారిని ఆదుకునేందుకే ఈ పథకాన్ని రూపొందించినట్లు ఆయన వివరించారు. సీఎం పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ప్రవాసీయులతో భారీ సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వివిధ గల్ఫ్ దేశాల నుంచి టీడీపీ అభిమానులు, ప్రముఖులు, ప్రవాసాంధ్రులు దుబాయ్‌కు చేరుకుంటున్నారు.

### తెలంగాణ కేబినెట్ సమావేశం.. కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం..

మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు నీటి పారుదల ప్రాజెక్టులపై కేబినెట్ చర్చించనుంది. అలాగే ఎస్ఆర్ఎస్‌పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. వీటితోపాటు మరికొన్ని ప్రభుత్వ పాలసీ విధానాలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

### ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

ఆసుపత్రి కొత్త భవనాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు ఆధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లుగా గదుల నిర్మాణం, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పదిరోజులకు ఒకసారి పర్యటించాలని సూచించారు.

### 50 ఏళ్ల తర్వాత స్వగ్రామానికి నాగా ఉద్యమ నేత మయివా

#### ఘన స్వాగతం పలికిన ప్రజలు

నాగా ఉద్యమ నేత, నేషనలిస్ట్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ అధినేత థయింగ్‌లాంగ్ ముయివా దాదాపు 50 ఏళ్ల తర్వాత స్వగ్రామానికి వచ్చారు. బుధవారం మణిపూర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలోని స్వగ్రామమైన సోమ్‌డాల్‌కు చేరుకున్నారు. 91 ఏళ్ల ముయివాకు అక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు. వేలాది మంది నాగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో రాగా, ఈటెలతో పాటు తలపాగాలు ధరించిన పురుషులు ముయివాను స్వాగతించారు. అనేక మంది పార్టీ కార్యకర్తలు సైతం హాజరయ్యారు. ఇది నాగాలందరికీ ఒక భావోద్వేగ క్షణమని, తామంతా ఆయన కథ వింటూనే పెరిగామని వారు తెలిపారు.

#### వారం రోజుల పాటు స్వగ్రామంలోనే మయివా

ఆయన పర్యటన నేపథ్యంలో జిల్లాలో అనేక హోర్డింగ్‌లు, వాల్ పెయింటింగ్‌లు ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో రాత్రి శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కేంద్రం నుంచి 25 కి.మీ దూరంలో ఉన్న తన స్వస్థలమైన సోమ్‌డాల్ గ్రామానికి ముయివా వెళ్తారని మరొక అధికారి వెల్లడించారు. ఆయన రాక కోసం సోమ్‌డాల్ వద్ద హెలిప్యాడ్ నిర్మించినట్లు ఆయన వివరించారు. తన స్వగ్రామంలో ఒక వారం బస చేసిన తర్వాత అక్టోబర్ 29న మణిపుర్‌లోని సేనాపతి జిల్లా మీదుగా దిమాపూర్‌కు వెళతారాని పేర్కొన్నారు. 1960లో జరిగిన నాగా ఉద్యమంలో థయింగ్‌లాంగ్ ముయివా కీలక పాత్ర పోషించారు. కాగా, 1975 నవంబరులో నాగా నేషనల్ కౌన్సిల్ ఎన్ఎన్‌సీలోని

## ప్రాణాలు తీసిన పిడుగులు - పొలంలో పనిచేస్తూ ముగ్గురు మహిళలు మృతి

మొదటి పేజి తరువాయి

మరో మహిళకు తీవ్రగాయాలు అయ్యాయి. మృతులను మరియమ్మ (45), షేక్ ముజాహిద(45)గా గుర్తించారు. సంఘటన స్థలానికి అర్బన్ ఎస్సై నాగార్జున చేరుకుని విచారణ చేపట్టారు. అలాగే ఘటనా స్థలానికి కుటుంబసభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. మృతుల కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటడంతో ఆ ప్రాంతమంతటా విషాదఛాయలు అలముకున్నాయి. మరోవైపు పల్నాడు జిల్లా దాచేపల్లిలోని చాపలగడ్డలో నివాసం ఉంటున్న మాణిక్యం అనే మహిళ పిడుగు పడి మృతి చెందింది. పొలంలో పని చేస్తుండగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో పనులు ఆపేసి చెట్టు కింద నిలబడింది. అదే సయమంలో పిడుగు పడింది. సొమ్మసిల్లి పడిపోయిన 50 ఏళ్ల మాణిక్యం అనే మహిళను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. అనంతపురం జిల్లా కంబదూరు మండలం మర్రిమాకులపల్లిలో మరో దారుణం చోటుచేసుకుంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడటంతో పిడుగుపాటుకు గురై మూడు ఎద్దులు మృతి చెందాయి. తన వ్యవసాయానికి జీవనాధారమైన మూడు ఎద్దులు మృతి చెందడంతో రైతు గంగప్ప కన్నీటి పర్యంతమయ్యారు. గత కొన్నేళ్లుగా మూడెద్దులతో జీవనం సాగించిన రైతు గంగప్ప ఒక్కసారిగా తన ఎద్దులు మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అయితే



వాతావరణ మార్పుల ప్రభావంతో దేశవ్యాప్తంగా కుండపోత వర్షాలతోపాటు ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లు పెరుగుతున్నాయి. సాధారణంగా వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉపరితల వాతావరణం వేడెక్కడంతో మార్చి–జూన్ మధ్యకాలంలో వాటి తరచుదనం, తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కొన్నేళ్లుగా మిగిలిన రోజుల్లోనూ పిడుగుపాట్లు పెరుగుతున్నాయి. ఫలితంగా భారీగా ప్రాణ, ఆస్తినష్టం సంభవిస్తున్నాయి. ఎక్కువగా రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు బలవుతున్నారు. భారత వాతావరణ శాఖ, రాష్ట్రాల విపత్తుల నిర్వహణ శాఖలు ఎప్పటికప్పుడు సందేశాలు పంపిస్తున్నా, వారు పనిలో తలమునకలై గుర్తించలేకపోతున్నారు. అక్కడ పిడుగులు ఎక్కువ : ఐఎండీ, క్లైమేట్ రెసీలియంట్ అబ్జర్వింగ్ సిస్టమ్స్ ప్రమోషన్ కౌన్సిల్ అధ్యయనం ప్రకారం భారత్‌లో 2019 ఏప్రిల్ నుంచి 2024 మార్చి మధ్యలో పిడుగుపాటు ఘటనలు 57 శాతం పెరిగాయి. దేశంలో సగటున ఉష్ణోగ్రత ఒక డిగ్రీ సెల్సియస్ పెరిగితే వాటి ముప్పు 7 నుంచి 18 శాతానికి పెరిగింది. 2024లో దేశవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల ప్రభావంతో 2,400 మందికి పైగా మరణించగా, వారిలో 1,280 మందికి పైగా ఉరుములు, పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఒడిశా, బిహార్‌లోని భౌగోళిక పరిస్థితుల కారణంగా అక్కడ పిడుగులు ఎక్కువగా సంభవిస్తున్నాయి. వీటిపై అధ్యయనానికి భారత వాతావరణ శాఖ ఆధ్వర్యంలో రీసెర్చి టెస్ట్ బెడ్ ఏర్పాటు చేయనున్నారు. 30/30 భద్రత నియమం : మెరుపు కనిపించిన తర్వాత ఉరుము శబ్దం వినిపించడానికి 30 క్షణాల్లో సురక్షిత ప్రాంతంలోకి వెళ్లిపోవాలి. చివరిగా ఉరుము శబ్దం వినిపించిన 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండాలి. 'దామిని'తో పిడుగుల సమాచారం : పుణెలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీయరాలజీ రూపొందించిన 'దామిని' యాప్ ద్వారా పిడుగుల సమాచారం తెలుసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా దీన్ని వినియోగిస్తున్నారు. మనకు సమీపంలో 20–40 కి.మీ. పరిధిలో పిడుగు పడే ఆస్కారముంటే ఆ యాప్ ముందుగానే అప్రమత్తం చేస్తుంది. మన కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లు నమోదు చేసి, వారిని అప్రమత్తం చేసే అవకాశముంది. పిడుగుపాటుకు గురైతే : బాధితుడి శ్వాసక్రియ, హృదయ స్పందన పరిశీలించాలి. శ్వాస తీసుకోలేకపోతే వెంటనే నోటి ద్వారా గాలి అందించాలి. పల్స్ లేకపోతే సీపీఆర్ చేయాలి. త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. తమిళనాడు, దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్

మొదటి పేజి తరువాయి



తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, "వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయి" అని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

## బిహార్ ఎన్నికల్లో మోదం- ఖేదం: గుట్టగా చక్కబెట్టుకున్న ఎన్డీఏ

మొదటి పేజి తరువాయి

విపక్ష మహా గఠ్?బంధన్?లో పగుళ్లకు దారితీసిన కారణాలు ఏమిటి ? ఈ కథనంలో చూద్దాం.

### ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణి

మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) తన పంతాన్ని నెగ్గించుకుంది. విపక్ష ఇండియా కూటమిలో అత్యధిక అసెంబ్లీ సీట్లు ఈ పార్టీయే దక్కించుకుంది. 143 స్థానాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రాష్ట్రంలోని మొత్తం 243 స్థానాల్లో ఇది దాదాపు 59 శాతానికి సమానం. ముస్లిం–యాదవ్ ఓటు బ్యాంకునే మరోసారి ఆర్‌జేడీ నమ్ముకుంది. తమకు ఆ రెండు వర్గాల మద్దతు లభించి తీరుతుందనే నమ్మకంతో మెజారిటీ సీట్లలో బరిలోకి దిగింది. అయితే ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణి ఇండియా కూటమిలోని పలు మిత్రపక్షాలకు నచ్చడం లేదని సమాచారం. అందుకే పలుచోట్ల ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ నేతలు నామినేషన్లు వేశారు. ఆయా చోట్ల ఆర్‌జేడీ ఓట్లను ఈ పార్టీలు చీలిస్తే, ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయ అవకాశాలు పెరిగిపోతాయి. ఆర్‌జేడీ మాత్రం ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటోంది. కొన్నిచోట్ల మిత్రపక్షాలతో తమకు స్నేహపూర్వక పోటీ ఉంటుందని చెప్పుకుంటోంది.

### ఇండియా కూటమికి ఇవీ సవాళ్లు

విపక్ష ఇండియా కూటమిలో ఆర్‌జేడీకి 143 సీట్లు, కాంగ్రెస్‌కు 61, వామపక్షాలకు 33, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)కి 15, ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ (ఐఐపీ)కి 3 సీట్లను కేటాయించారు. 143 ం 61 ం 33 ం 15 ం 3 = 255 సీట్లు అవుతాయి. కానీ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 243 సీట్లే ఉన్నాయి. ఈ లెక్కన 12 సీట్లలో విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటున్నాయి. కొన్ని చోట్ల కాంగ్రెస్, సీపీఐ–ఎంఎల్ అభ్యర్థులు ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారు. మరికొన్ని చోట్ల కాంగ్రెస్, ఆర్‌జేడీ అభ్యర్థులు తలపడుతున్నారు. ఇంకొన్ని చోట్ల ఆర్‌జేడీ, వీఐపీ పార్టీ అభ్యర్థులు ఢీకొంటున్నారు. అయితే 4 స్థానాల్లో స్నేహపూర్వక పోటీకి ఇండియా కూటమి పార్టీల మధ్య సయోధ్య కుదిరిందని సమాచారం. నర్కటియాగంజ్, వైశాలి, రాజపకర్, రోసెరా, బచ్వారా, కహల్గావ్, బిహార్‌షరీఫ్, సికందరా అనే 8 స్థానాల్లో మాత్రం ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులు పరస్పరం ఢీకొనబోతున్నారు. గయ, ముంగేర్, బంకా, సివాన్ వంటి జిల్లాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నామినేషన్లు వేశారు. ఈ స్థానాల్లో కాంగ్రెస్ క్యాడర్ బలంగా ఉంది. మిత్రపక్షం నుంచి పోటీ ఎదురుకావడం ఆర్‌జేడీకి నెగెటివ్‌గా మారొచ్చు. వామపక్ష పార్టీల్లో సీపీఐ–ఎంఎల్ 21, సీపీఐ 8, సీపీఎం 4 సీట్లు పొందాయి. గయ, సివాన్, అరా, జెహానాబాద్ వంటి స్థానాల్లో బలమైన వామపక్ష అభ్యర్థులు ఉన్నారు. వారికి కార్మికవర్గం మద్దతు ఉంది. అయితే ఈ జిల్లాల్లో ఆర్‌జేడీపై వ్యతిరేక భావన ఎక్కువగా ఉంది. ఈ అంశం వామపక్షాల ఓటుబ్యాంకుకు చిల్లుపెట్టే ముప్పు ఉంది. ఉత్తర బిహార్ ప్రాంతంలోని నిశాద్ సామాజిక వర్గంలో వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేశ్? సాహ్నికి మంచి పేరుంది. అయితే ఆయన డిప్యూటీ సీఎం పదవిని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశం ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు ఏమాత్రం నచ్చడం లేదు. అయినప్పటికీ నిశాద్ సామాజిక వర్గం మద్దతు కోసం ఆయన్ను కూటమిలో నిలుపుకున్నాయి. పలు అసెంబ్లీ స్థానాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులకు



వ్యతిరేకంగా వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ నేతలు నామినేషన్లు వేశారు. దీనివల్ల ఆయా చోట్ల ఆర్‌జేడీ విజయావకాశాలు తగ్గే ఛాన్స్ ఉంది. ఇండియా కూటమిలో ఉన్న ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించింది. ఝార?ండ్ సరిహద్దుల్లో ఉన్న కతిహార్, బంకా, జముయ్ వంటి అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ ఆశించిందని సీనియర్ జర్నలిస్ట్ రవి ఉపాధ్యాయ తెలిపారు. కానీ వాటిని ఇచ్చేందుకు ఆర్‌జేడీ తిరస్కరించిందన్నారు. దీంతో జేఎంఎం సైలెంట్ మోడ్‌లో ఉండిపోయిందని చెప్పారు. ఝార?ండ్ బార్డర్‌లోని అసెంబ్లీ స్థానాలపై జేఎంఎంకు బలమైన పట్టు ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయా చోట్ల జేఎంఎం సహకారం లభించకుంటే, ఆర్‌జేడీ, ఇతర మిత్రపక్ష అభ్యర్థుల గెలుపు ఛాన్స్‌లు తగ్గిపోతాయన్నారు. జేఎంఎంకు సీట్లు ఏవీ ఇవ్వకపోడం అనేది, భవిష్యత్తులో ఝార?ండ్‌లో కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీల ఎదుట రాజకీయ సవాళ్లు నిలిచే ముప్పు ఉంటుందని రవి ఉపాధ్యాయ విశ్లేషించారు.

### ప్రశాంత్ కిశోర్‌కు బిగ్ షాక్

ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ నుంచి నామినేషన్లు వేసిన నలుగురు అభ్యర్థులు చివరి నిమిషంలో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. బ్రహ్మపూర్, దానాపూర్, తారాపూర్, మోతిహారిలకు చెందిన జన్ సురాజ్ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో రాజకీయ మాంత్రికుడు పీకేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. దీనిపై ప్రశాంత్ కిశోర్ భగ్గుమన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే తమ అభ్యర్థులు నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం హోంమంత్రి అమిత్ షా, బిహార్ బీజేపీ ఇంఛార్జి ధర్మేంద్ర ప్రధాన్‌లు తమ అభ్యర్థులను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి ఒత్తిడి వల్లే తమ అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.

గుట్టుగా చక్కబెట్టుకున్న ఎన్డీఏ

సీట్ల పంపకాల వ్యవహారాన్ని అధికార ఎన్డీఏ కూటమి గుట్టుగా చక్కబెట్టుకుంది. బీజేపీ 101 సీట్లు, జేడీయూ 101 సీట్లు, ఎల్‌జేపీ 29, హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 6, ఉపేంద్ర కుశ్వాహకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా 6 సీట్లను పొందాయి. సీట్ల పంపకాల అంశంపై ఎన్డీఏ కూటమి సంయుక్త విలేకరుల సమావేశాన్ని నిర్వహించలేదు. అయినప్పటికీ నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన వెంటనే ఈ కూటమిలోని ప్రతి పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. అభివృద్ధి, స్థిరత్వం నినాదంతో సీఎం నీతీశ్ కుమార్ పట్నా నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

### బీజేపీ రెబల్స్‌ను దారికి తెచ్చిన అమిత్ షా

బీజేపీ తమ రెబల్స్ అభ్యర్థుల్లో చాలా మందిని తిరిగి పార్టీలోకి తీసుకురావడంలో సక్సెస్ అయింది. తద్వారా ఎన్నికల్లో ఓట్లు చీలకుండా జాగ్రత్తపడింది. నామినేషన్ల ఉపసంహరణ గడువుకు ముందే కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా చాలామంది రెబల్స్ అభ్యర్థులతో మాట్లాడారు. పట్నా సాహిబ్ నుంచి శిశిర్ కుమార్, భాగల్పూర్ నుంచి అశ్విని చౌబే కుమారుడు అర్జిత్ శశ్వత్, గోపాల్‌గంజ్ నుంచి కుసుమ్ దేవి కుమారుడు అనికేత్ కుమార్, బక్సర్ నుంచి అమరేంద్ర పాండే తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. దీనివల్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్ల చీలిక ముప్పు తప్పింది. ఈవిధంగా సకాలంలో రెబల్స్‌ను దారికి తెచ్చుకోవడంలో విపక్ష ఇండియా కూటమి అగ్రనేతలు సక్సెస్ కాలేకపోయారు.

### ఐక్యత కలిగిన ఎన్డీఏదే పైచేయి

'ఇండియా కూటమిలోని అంతర్గత ఘర్షణలను బట్టి ఒక విషయం తేటతెల్లం అవుతోంది. ఎన్డీఏ కూటమిదే పైచేయిగా కనిపిస్తోంది. ఐక్యంగా ఉన్న ఎన్డీఏను, చీలిపోయిన ఇండియా కూటమి ఎదుర్కోవడం కష్టమే అనిపిస్తోంది. ఒక నెల క్రితం విపక్ష కూటమిలో ఉన్న దూకుడు ఇప్పుడు కనిపించడం లేదు. కనీసం విపక్ష పార్టీల అగ్రనేతల మధ్య కూడా ఏకాభిప్రాయం కనిపించడం లేదు. ఈ అంశం ఎన్నికల ఫలితాలపై తప్పక ప్రభావం చూపుతుంది. విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటూ, అంతర్గత ఘర్షణ ద్వారా తమ విజయ అవకాశాలను తగ్గించుకుంటున్నారు' అని సీనియర్ జర్నలిస్ట్ సునీల్ పాండే విశ్లేషించారు.

### ఆర్‌జేడీకి ఎక్కువ సీట్లున్నా, గెలుపు అవకాశాలు తక్కువే

'ఆర్‌జేడీ తన పంతాన్ని నెగ్గించుకుంది. ఎక్కువ సీట్లలో అది పోటీ చేస్తున్నప్పటికీ, దానికి మిత్రపక్షాల మద్దతు లేదు. ఈ ఒంటరితనం ఆర్‌జేడీకి మైనస్ పాయింటుగా మారొచ్చు. 143 సీట్లలో కాంగ్రెస్, వామపక్షాలు, వీఐపీ పార్టీల ఓట్లు ఆర్‌జేడీకి బదిలీ కావడం అంత ఈజీ విషయం కాదు. ప్రత్యేకించి సీమాంచల్ ప్రాంతంలో ఆర్‌జేడీ పట్టు సడలింది. అక్కడ దానికి రెబల్స్ బెడద ఎక్కువగా ఉంది. ఆర్‌జేడీ అభ్యర్థులకు ఎన్డీఏ అభ్యర్థుల కంటే మిత్రపక్ష అభ్యర్థుల నుంచే ఎక్కువ పోటీ ఎదురుకావచ్చు. ఫలితంగా ఆర్‌జేడీ పోటీచేసే స్థానాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు అవకాశాలు పెరుగుతాయి' అని రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ రాజీవ్ రంజన్ సింగ్ పేర్కొన్నారు.

మాలో ఐక్యత ఉంది– వాళ్లలో లేదు : బీజేపీ

'బీజేపీలో అస్సలు చీలిక అనేది ఉండదు. మా పార్టీ రెబల్స్ అందరినీ శాంతింపజేశాం. దీనివల్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు అవకాశాలను పెంచాం. ఓట్ల చీలిక జరగకుండా జాగ్రత్తపడ్డాం. మా పార్టీ అగ్రనాయకత్వం ఈ దిశగా చేసిన ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి. మరోవైపు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య ఐక్యత లేదు. గత 20 ఏళ్లు ఆర్‌జేడీని బిహార్ ప్రజలు విశ్వసించడం లేదు. వాళ్లకు విజన్ లేదు. అందుకే విపక్ష పార్టీలను ప్రజలు నమ్మరు' అని బీజేపీ అధికార ప్రతినిధి డానిశ్ ఇక్బాల్ పేర్కొన్నారు.

ఎన్డీఏ కూటమిలో కూడా ఐక్యత లేదు : ఆర్‌జేడీ

'ఎన్డీఏ కూటమిలో కూడా ఐక్యత లేదు. ఉపేంద్ర కుశ్వాహకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ, జేడీయూ నుంచి స్వతంత్ర అభ్యర్థులు ఆరు సీట్లలో పోటీ చేస్తున్నారు. వాళ్లలాగే మా కూటమిలో కూడా కొంత అసంతృప్తి ఉంది. ఇండియా కూటమిలోని మిత్రపక్షాల అభ్యర్థులు పరస్పరం పోటీపడుతున్న స్థానాలపై ప్రస్తుతం అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ వ్యవహారం కొలిక్కి వస్తుంది. ఓట్ల చీలిక జరగకుండా మేమూ జాగ్రత్తపడతాం. తేజస్వి యాదవ్ నాయకత్వంలో మార్పు తీసుకొస్తాం. ప్రతి ఇంటికీ ఉద్యోగాలు ఇస్తాం' అని ఆర్‌జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ తెలిపారు.

## గాలి మాటలతో ఇంకెంత కాలం మోసం చేస్తవ్ రేవంత్ రెడ్డి


మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: : ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలు ఘనం.. ఆచరణ శూన్యం అని గాలి మాటలతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తవు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. స్కావెంజర్లకు వేతనాలతో పాటు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ ఇప్పించాలని ఇవాళ సిద్దిపేటలో పలు ఉపాధ్యాయ సంఘాలు హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీశ్ రావు.. కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్ల వంటి చిరు ఉద్యోగులు వేతనాల కోసం ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. చిరు ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం మీకు చేతకాదా? అని సీఎంను ప్రశ్నించారు.

జూ.ఎన్టీఆర్ ఫొటోలు మార్ఫింగ్ కలకలం.. సీపీ సజ్జనార్ కు ఫ్యాన్స్ ఫిర్యాదు

మీ సొంత శాఖలో వేతన సమస్యలు కనిపించడం లేదా?:

పేద విద్యార్థుల కడుపు నింపే మధ్యాహ్న భోజన పథకం నిధులుఏడాదిగా పెండింగ్‌లో పెట్టారని, కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని నిలిపివేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా అమలు గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి.. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా? అని నిలదీశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పి, ఆచరణలో మాత్రం గాలికి వదిలేశారని విమర్శించారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవలందించిన విశ్రాంత



ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులైన బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని మానసికంగా వేధించడం అమానవీయం, అనైతికం అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలు తరబడి ఎదురు చూస్తున్నామని చెబుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చలించిపోతున్నదన్నారు. మధ్యాహ్న భోజన పథకం సహా విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఊరురా, దండారి సంబరాలలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు న్యాయవాది పంద్రం శంకర్



**అక్షర విజేత :** అదిలాబాద్ జిల్లా బ్యూరో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని కొత్తపల్లి, రెండ్లపల్లి, పట్నాపూర్, మేడిగూడ, దీప్ గూడా, గ్రామాలలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు, ఆ గ్రామాలలో పర్యటించి,దండారి ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ, ఆదివాసీ గ్రామాలలో ఆనాటి ఆచార సంప్రదాయలను, పాటిస్తూ, భవిత రాలకు సంస్కృతి, సంప్రదాయలను ,అందించ వలసిన బాధ్యత అందరిపై ఉందని ఏ అవసరం ఉన్న ఆదివాసుల సమస్య ల పరిష్కారనికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న, మండల అధ్యక్షులు కనక అమృత్ రావ్, ఆత్రం మోహన్, మాడవి కృష్ణ ,మాడవి మనోహర్, తోడషం గోపాల్, నిలకాంత్ రావ్, పటేల్, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

# ఘనంగా ఓడ్ సమాజ పితృ పూజలు





**అక్షరవిజేత,బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని దీపావళి పండుగ మరుసటి రోజున, ఓడ్ సమాజం తాత ముత్తత ల కాలం నుండి సాంప్రదాయాలతో, నది కీ వెళ్లి పితృ అమావాస్య జరుపుకుంటారు. ముందుగా పూజలు చేసి, నదిలో స్నానాలు చేసి, పితృ అమావాస్య నేపథ్యంలో పిండ ప్రధానాలు చేస్తారు. ఈ సమాజంలోని ప్రజలు ఆధునికతకు చాలా దూరంలో, అభివృద్ధి తెలియని అమాయకులు వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఓడ్ సమాజ్ ఉపాధ్యక్షుడు మోహిత్ సంజయ్, పవర్ సంజయ్ ఇచ్చోడ మండల అధ్యక్షుడు, పవార్ గంగారాం బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు, లక్ష్మణ్, పండిత్, కిషోర్, సంజు, సుధాకర్, అజయ్, కృష్ణ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించి దీనికి వేసిన సీళ్లను పరిశీలించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఫైర్ ఆఫీసర్ శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు ధన్వాల్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్మూర్ డివిజన్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ డివిజన్ లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లి, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాలలో కొనసాగుతున్న కేంద్రాలను పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న పంట నాణ్యతను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఆరబెట్టిన మొక్కజొన్న నిల్వలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కనీస మద్దతు ధర అందించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేమ 14 శాతానికి లోబడి ఉండేలా ఆరబెట్టి, శుభ్రపర్చిన మొక్కజొన్న పంటను కేంద్రాలకు తెచ్చి పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులు తెచ్చిన పంట నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించి, ట్యాబ్ ఎంట్రీ చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు, మార్క్ ఫెడ్ డీ.ఎం మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ లో రాబోయే 25 ఏళ్లకు కావల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తారని కాంగ్రెస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఎలివేటెడ్ కారిడార్ కు నష్టపరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం 303 కోట్ల నిధులను బోర్డు అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవడంతో స్థానిక కాంగ్రెస్ నేతల్లో సంతోషం నెలకొన్నది. ఈ నేపథ్యంలో నాల్గో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు స్థానిక నేతలు స్పష్టం చేశారు. బోర్డు చరిత్రలో ఏనాడు ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన సందర్భాలు లేవని వివరించారు. సీఎం రేవంత్ చొరవ, స్థానిక ఎమ్మెల్యే సహకారం, బోర్డు సీఈఓ తీసుకున్న చొరవతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాల్గో వార్డు అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌడ్, సంతోష్ దేవాలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ఒకటో వార్డు అధ్యక్షుడు మారుతి గౌడ్, జలందర్ రెడ్డి, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# డీఎస్పీ గా ఎన్నికైనా సుమశ్రీ కి సన్మానం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీగా ఎన్నికైన సుమ శ్రీ కి ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెమాన్ గోవింద్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ. పేద దళిత కుటుంబం లో జన్మించి గ్రూప్ 1 ఫలితాలలో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపిక కావడం యావత్తు సమాజానికి ఆదర్శం అని పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు . భవిష్యత్తు లో ఉన్నత అవకాశాలు పొందాలని ప్రభుత్వ ఉద్యోగి ప్రజల పట్ల సేవాభావం తో ఉండాలన్నారు. సుమశ్రీ విజయం ఎంతోమంది విద్యార్థులకు యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమం లో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త గొర్ల అంజి చీమనగుంట పల్లి మాజీ ఉప సర్పంచ్ పాముగంటి బాలరాజు ఎమ్మార్పీఎస్ నాయకులు తరుణ్ మాదిగ అంజి మాదిగ సురేష్ మాదిగ మహేష్ మాదిగ రాజానగరం రాజేష్ మాదిగ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు.

ఒక్క చదువు మాత్రమే గౌరవాన్ని ఇస్తుంది

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** యువత పట్టుదలతో కష్టపడి చదవడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన లక్ష్మయ్య %ఉ% ఈశ్వరమ్మ ల కొడుకు మోహన్ కుమార్ నీట్ పరీక్ష లో 383 మార్కులతో 6000 స్టేట్ ర్యాంక్ తో జయశంకర్ భూపాలపల్లి లో ఎంబిబిఎస్ సీట్ విద్యార్థిని డా. జి. చిన్నారెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ కుమార్ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడ%ం% చాల గర్వకారణమన్నారు.పేద కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి చదవి ఎంబిబిఎస్ లో సీట్ సాధించినందుకు చాల సంతోషకరమని కొనియాడారు.తను ఒక మంచి డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకొని వనపర్తి నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఎఐసిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రోహిత్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులుజర్నాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, వాకిటి బాలరాజ్,కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, రామ్ సింగ్ నాయక్, మన్యం యాదవ్, అబ్బాల,నందిమల్ల రాము, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రైతులు ధాన్యం విక్రయించుకునేందుకు కేంద్రాలవద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. బుధవారం ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తాటితండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తుందని, నిజామాబాద్ జిల్లాలో గత ధాన్యం కొనుగోలు ఐకెపి ఆధ్వర్యంలో 100 సెంటర్ ఇస్తే, ప్రస్తుతం 200 ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాలకు అప్పజెప్పిందని అన్నారు. అయితే గత ధాన్యం కొనుగోళ్ల ద్వారా ఐకెపి మహిళలకు కోటి రూపాయల లాభం వచ్చిందని ఎమ్మెల్యే చెప్పారు. 200 ఐకెపి సెంటర్ల వల్ల ఐకెపి మహిళలకు సుమారు రెండు కోట్ల లాభం వస్తుందని అంచనా వేశారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. రైతులు ఇచ్చిన ధాన్యానికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని అధికారులను సూచించారు. ఎటువంటి అవకతవకలు జరగకూడదని ఐకెపి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చింతల కిషన్, లింగాపూర్ సంతోష్ రెడ్డి, రాయసింగ్, పరశురాం నాయక్, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థికి సన్మానం

**అక్షర విజేత కృష్ణ :** మాగ్దర్ల ఇంగ్లీష్ మీడియం స్కూల్ గుడెబల్లూరులో పూర్వ విద్యార్థి అయిన పంతిగి చంద్రశేఖర్ గ్రూప్ 2 ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో ఏ.ఎస్.ఓ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగానికి నియమకమైన,సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ మా పాఠశాల లో చదివిన విద్యార్థి గ్రూప్ 2 ఉద్యోగం రావటం చాలా సంతోషం అని మిగతా విద్యార్థుల బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు తెచ్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠశాల కరస్పాండెంట్ డి నర్సింలు, పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, మాగనూరు మాగ్దర్ల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, మాగ్దర్ల పేరెంట్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మన్న, మాగ్దర్ల ఇంగ్లీష్ మీడియం గుడెబల్లూరు ప్రిన్సిపాల్ డి భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత పాఠశాల ఉపాధ్యాయులు చైత్ర ,భవాని, రేణుక, మహేశ్వరి, నితీశ, స్వాతి, ఊర్మిళ, లక్ష్మణ్, నవీన్ కుమార్ రెడ్డి. గ్రామ పెద్దలు మజ్జిగ సురేష్, సోమ ప్రకాష్ , హన్మేసప్ప, వాకిటి నారాయణ, పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఇందల్వాయి మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఆయన స్వయంగా పరామర్శించి సానుభూతి తెలిపారు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే తిర్మన్ పల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సతీష్ తండ్రి కాపర్ల రాములు ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తదుపరి, ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాగౌడ్ మరణంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ గౌడ్, తిర్మన్ పల్లి మాజీ సర్పంచ్ చింతల కిషన్,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు మోహన్, యువ నాయకులు అతిష్, లోలం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సిలబస్ పూర్తి చేసి ప్రాక్టికల్స్ కు సిద్ధం చేయండి

ప్రిన్సిపల్స్ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంటర్ విద్యార్థులకు నవంబర్ నెలలో సిలబస్ పూర్తి చేసి ప్రాక్టికల్స్ కు విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవి కుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశ%ం% జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మరమ్మత్తుల కోసం ఇంటర్ విద్యా బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకొని సివిల్, ఎలక్ట్రికల్, ఫర్నిచర్ ఇతర అన్ని మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రయోగశాలలకు కేటాయించిన నిధులను వినియోగించుకొని వెంటనే ప్రాక్టికల్స్ కు అవసరమైన మెటీరియల్ ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. అలాగే ఇంటర్ బోర్డ్ కేటాయించిన నిధులను వినియోగించుకున్నట్లుగా సర్టిఫికెట్లను డి.ఐ.ఈ.ఓ. కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. ఇంకా విద్యార్థుల యుడైస్, అపార్ పనులు పూర్తికాని కళాశాలలో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా అటెండెన్స్ ను పూర్తి స్థాయిలో విద్యార్థుల హాజరయ్యేట్లుగా ప్రిన్సిపాల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు తేదీలను ప్రకటిస్తుందని కావున భవిష్యత్తులో విద్యార్థులను చదువుపై శ్రద్ధ వహించేలా ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని అన్నారు గత సంవత్సరం నిర్వహించిన 90 రోజుల ప్రణాళికను ఈసారి కూడా అమలు చేసే అవకాశం ఉందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. ఇక ముందు అధ్యాపకులు హెచ్.ఆర్.ఎం.ఎస్. పోర్టల్ ద్వారానే సెలవు కోసం అనుమతి పొంది వినియోగించుకోవలసి ఉంటుందని, ప్రతి అధ్యాపకులు సిబ్బంది ఈ పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని ఉంటుందని అన్నారు. అలాగే టీచింగ్ డైరీలను కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. కళాశాలలో ఫర్నిచర్ ను కూడా మరమ్మతులు చేయించి ఇంకా విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన డెస్క్ బెంచిలను సమకూర్చుకునేందుకు వెంటనే ప్రతిపాదనలను పంపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# గిరిజన తెగలు ఐక్యమై స్వాభిమాన యుద్ధం సాగించాలి

గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

**అక్షరవిజేత మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో ఆర్ టీసి బస్ స్టాండ్ వద్ద కొమరం భీం జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కొమరం భీం తెలంగాణలోని గోండుల ఆదివాసి సమాజానికి చెందిన వీరుడు.ఆయన బ్రిటిష్ పాలనతో పాటు హైదరాబాదు నిజాం రాజ్యంలో ఆదివాసి గిరిజనులకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు.ఆదివాసుల భూములను ఆక్రమించే జమీందారులు,అరణ్యాధికారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయుధపూరిత పోరాటం చేశారు.ఆయన నాయకత్వంలో గిరిజన తెగలు ఐక్యమై స్వాభిమాన యుద్ధం సాగించాయి.కొమరం భీం పోరాటం కేవలం భూహక్కులకే పరిమితం కాకుండా, స్వాతంత్ర్యం, సమానత్వం,స్వయంప్రతిపత్తి కోసం సాగింది.ఆయన మరణం తర్వాత తెలంగాణ ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు.కొమరం భీం స్ఫూర్తితో నేటి తరాలు కూడా ఆదివాసుల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ ప్రభుత్వం అంబానీ,అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు స్థానిక అడవి సంపదను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.ఆదివాసుల భూములు, అరణ్యాలు, సహజ వనరులు దోచుకునే గురవుతున్నాయని,దీనికి వ్యతిరేకంగా కొమరం భీం స్ఫూర్తితో ప్రజలు ఐక్యంగా పోరాడాలి.ఆదివాసులపై జరుగుతున్న దాడులు,అరాచక చర్యలను అడ్డుకోవడం ప్రతి ప్రజాస్వామ్యవాది బాధ్యతగా పోరాటం చేసారన్నారు.ఈ కార్యక్రమంలో దుడ్డేల రామ్మూర్తి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి,సంపంగి రామచంద్రం వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి,వాసం ఆనంద్ న్యాయవాది,తిప్పర్తి శ్రీధర్ కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి,అలువల శ్రీనివాస్ కుమ్మరి సంఘం జిల్లా కార్యదర్శి,మధు ఎస్ఎఫ్ఐ నాయకులు,వల్లేపు రామకృష్ణ వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి,వివిధ ప్రజా సంఘాల నాయకులు బోడ యాకయ్య,మండల యుగంధర్,మచ్చ వెంకన్న,రాంబాబు,నగేష్,వెంకటేష్ మరియు దళిత,గిరిజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాడు అలా.. నేడు ఇలా..!

## ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు తీరిన సమస్య





**అక్షర విజేత షాద్నగర్ :** చేగూరు గ్రామంలో 26 మంది రైతులకు ఊరట 46 ఎకరాల్లో విరుద్ధంగా రక్షిత "కౌలుదారు పిటి" నీ తొలగించిన అధికారులు ధరణి లోపాలతో చాలా ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొన్న రైతాంగం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానించిన బాధిత రైతులు నాడు గత ప్రభుత్వంలో ధరణి లోపాల వల్ల 26 మందికి చెందిన 45 ఎకరాల భూమి రికార్డులో రక్షిత కౌలు దారు (పిటి) రావడంతో రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏళ్ల తరబడి కనీసం రైతుబంధు, అదేవిధంగా రైతు భరోసా డబ్బులు రాకుండా రైతంగం రికార్డుల్లో వచ్చిన అవకతవకల వల్ల ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో గ్రామకి నాయకుల సహకారంతో ఇప్పుడు ఆ సమస్య తీరింది. విషయం ఏమిటంటే నందిగామ మండలం చేగురు గ్రామంలో దాదాపు 26 మంది రైతులకు సంబంధించిన 45 ఎకరాల భూమి విషయంలో ధరణి లోపాల వల్ల రికార్డులలో సంబంధం లేకుండా పిటి రావడం జరిగింది. దీంతో 26 మంది రైతులు గత ప్రభుత్వంలో అనేకమంది అధికారులకు పెద్దలకు ప్రజాప్రతినిధులకు సైతం మొరపెట్టుకున్నారు. అయితే రైతుల సమస్య తీరలేదు. ఆ తర్వాత కొందరు పిటి తొలగిస్తామని ఎకరాకు 26 లక్షల చొప్పున కూడా సెటిల్మెంట్ చేయాలని అడిగిన దాఖలాలు ఉన్నట్లు రైతులు గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు 26 మంది రైతులు గ్రామ నాయకుల సహాయంతో ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ కలెక్టర్ నారాయణరెడ్డి తో ఈ విషయాన్ని సంప్రదించారు. వాస్తవాలు పరిశీలించిన కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్థానిక రెవెన్యూ సిబ్బంది రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో 26 మంది రైతులకు సంబంధించిన 45 ఎకరాల్లో ఉన్న పీటీ రికార్డులను వెంటనే పరిశీలించి తొలగించారు. అనేక ఏళ్లుగా రైతుబంధు రైతు భరోసా లేకుండా కాలం వెళ్లి తీసిన రైతాంగం ఇప్పుడు ఈ సమస్య తీరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తమకు న్యాయం జరిగిందని గతంలో కొంతమంది నాయకులు ఎకరా చొప్పున డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనను సైతం తాము మరువలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను స్థానిక క్యాంపు కార్యాలయంలో గ్రామస్తులు పెద్దలు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తదితరుల నేతృత్వంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతులు రాజు రెడ్డి మల్లారెడ్డి పాపా నరేష్ శంకర్ దేవేందర్ నరసింహ పోచయ్య జంగయ్య రాజు, శ్రీశైలం ఆనందం తదితరులు ఎమ్మెల్యేను ఘనంగసత్కరించారు.

# నవంబర్ 2న షాద్ నగర్ లో "సదర్ సమ్మేళనం"

## సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

## సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు)

## అక్షర విజేత షాద్నగర్

## రాజకీయాలకతీతంగా సదర్ నిర్వహించి యాదవుల ఐక్యత చాటాలి.



**అక్షర విజేత షాద్నగర్ :** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో వచ్చేనెల నవంబర్ 2వ తేదీ ఆదివారం రోజు సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు) తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ తాలూకా అధ్యక్షులు షాబాద్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం షాద్ నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవ సంఘం నాయకులు, సభ్యులతో కలిసి సదర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనను సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుంది కాబట్టి ఈ సా%శీ%ప్రదాయాన్ని గత 15 సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈసారి సదర్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సదర్ వేడుకలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా యాదవులందరూ కలిసిమెలిసి ఐక్యతతో సదర్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సదర్ వేడుకల్లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క యాదవుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు తగిన సూచనలు సలహాలు తెలిపారు. అదేవిధంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ శ్రీనివాస్ (కేశమోని శ్రీనివాస్ యాదవ్) ను శాలువా పూలమాలతో యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది చీపిరి చంద్రశేఖర్ యాదవ్ ను శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు షాద్నగర్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన నడికుడ ఆంజనేయులు యాదవులు ను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సదరు కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, సదరు కమిటీ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, కేశంపేట మండల అధ్యక్షుడు పసుల నర్సింలు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్, యువత జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, రిపోర్టర్ దోంద్ర ప్రవీణ్ యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్, అడ్వకేట్ చీపిరి చంద్రశేఖర్ యాదవ్, అంజి యాదవ్, లింగం యాదవ్, దామోదర్ యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, నక్క ఆంజనేయులు యాదవ్, అంజయ్య యాదవ్, చీపిరి శివరాములు యాదవ్, అనీల్ యాదవ్, లింగం యాదవ్, భువనగిరి రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# సిద్ధ రామేశ్వర స్వామి (స్వయంభు లింగ) మహా క్షేత్ర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం







## ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ సలహాదారు, ఎంపి సురేష్ శెట్కార్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లాలోని బిక్నూర్ మండల కేంద్రంలో సిద్ధ రామేశ్వర స్వామి (స్వయంభు లింగ) మహా క్షేత్ర, ఆలయ పునర్నిర్మాణ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్ ల సమక్షంలో ఘనంగా జరిపారు. కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలోని సిద్ధ రామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్ లు హాజరయ్యారు. సిద్ధరామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ గా తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందే దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా, సింగారపు నర్సమ్మ, నీలా అంజయ్య, అనుగు అమృత, సామ సంతోష్ రెడ్డి, పెంజర్ల ఈశ్వర్ రెడ్డి, ముత్తన్న ఓల్ల కిష్టయ్య, నాగర్తి రమేష్ రెడ్డి, గుడిసె నారాయణ, లింగి భాగయ్య, మోకాళ్ళ బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్, అక్కు కార్తీక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం చాలా పురాతన మైందని, భక్తులకు ఎంతో మహిమాన్వితం గల ఈ దేవాలయం సిద్ధ రామేశ్వర ఆలయం ద్వారానే బిక్కనూరు గ్రామానికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ ఆలయం నా నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నానని, తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన సిద్ధ రామేశ్వరుని దయవల్లనే అని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని సిద్ధ రామేశ్వరుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని గుడి అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన కమిటీకి తన వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధ రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. షబ్బీర్ అలీ ముస్లిం అయినా ఆలయాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటారని, సిద్ధ రామేశ్వరాలయం చాలా పురాతనమైనది, ఎంతో మహిమలు గల ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిరాజాగౌడ్, జనగామరాజు, బల్యాలసుదర్శన్, గోనె శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, ఐరెని సందీప్, గంపప్రసాద్, నరసింహారెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి గుడుగుల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ 125వ జయంతి ఉత్సవ వేడుక

## ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** బుధవారం.ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి మహిళా నాయకులు జెజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్ష్మి పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ మరియు సిద్ధిబోయిన భుజంగరావు కొమరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి,చింత సమ్మయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ మాట్లాడుతూ ఆదివాసి పోరాట యోధుడు,గోండు బొబ్బిలి కొమురం భీం125వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ లంబడాలు మహారాష్ట్రంలో బీసీలుగా చతిస్గడ్ రాష్ట్రంలో ఎస్సీలుగా రాజస్థాన్ లో ఓసిలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఎస్టీలుగా కొనసాగుతారని వారు ప్రశ్నించారు.1976 సంవత్సరం నుండి లంబడాలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్,విద్యా, ఉద్యోగ రాజకీయ, సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3 ఏటూరు నాగారం ఐ.టి.డి.ఏ నందు తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగించాలని కోరుతూ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు యువతి యువకులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను తొలగింపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి,గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా నాయకులు కుంజ మహేష్ , శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు క్రిష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు ఉండం రాంప్రసాద్,శంకర్,మట్టి రమేష్,ఆదివాసి ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా కంటోన్మెంట్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ లో మౌళిక సౌకర్యాల కల్పన కోసం 303 కోట్ల రూపాయలను వినియోగిస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. నిధుల ఖర్చు పై బోర్డు అధికారులు, ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న బస్తీలు, నాలాలు, డ్రైన్ ల నిర్మాణ పనులు చేపట్టేలా కసరత్తు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు స్థానిక ప్రజలు వారి సమస్యలన పరిష్కారం కోసం బోర్డులో దరఖాస్తు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ ఈటర రాజేందర్ ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఎలివేటెర్ కారిడార్ తో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను బోర్డు ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించేలా నిధులు మళ్లించినట్ల ఘనత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి దక్కిందన్నారు. కంటోన్మెంట్ లో రాబోయే 30 ఏళ్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించేంలా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ భానుక మల్లికార్జున్, వంశాతిలక్ తదితరులు పాల్గొన్నారు..

# మార్కుక పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**అక్షర విజేత గజ్వేల్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 100,మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు కేసులు నమోదు నేరస్తులను పట్టుకోవడం ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి జరుగుతున్న సైబర్ నేరాల గురించి పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు మరియు సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి తదితర అంశాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ,కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి ఎస్ఐ దామోదర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలి



**అక్షర విజేత. కమ్మర్ పల్లి :** కమ్మర్ పల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో రాజు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ళను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిలతో సమావేశం

## పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి

## హాజరైన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్





**అక్షర విజేత షాద్నగర్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో సోమాజిగూడ డివిజన్ లో మాగంటి సునీతమ్మ ను గెలిపించు కోవటానికి సామాజిక మాధ్యమాలలో నిర్వహించాల్సిన ప్రచార అంశాలపై దివంగత నేత మాగంటి గోపీనాథ్ గారి క్యాంప్ ఆఫీస్ శ్రీనగర్ కాలనిలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్,న్యాయవాది దీప్తి, భూత్ ఇంచార్జిలు,సోషల్ మీడియా ఆర్గనైసర్స్,స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం




**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం నేత సింగారం సుదర్శన్ షాబాద్ లో రిజర్వేషన్ కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం నేత సింగారం సుదర్శన్ స్పష్టం చేశారు. జిల్లాలోని షాబాద్ మండలం కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో 11వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి సింగారం సుదర్శన్ తదితర స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. దీక్ష చేపట్టిన ఆందోళనకారులకు ఆయన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం వ్యహరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా బంద్ చేపట్టామన్నారు. ఒకవైపు కేంద్రం రిజర్వేషన్ల బిల్లును ఆర్డినెన్స్ అడ్డుకుంటూనే మరోవైపు రాష్ట్రంలో బీసీలు చేపట్టిన బంద్‌కు మద్దతు ప్రకటించడం విడ్డూరమన్నారు. శాసనసభలో బీసీల రిజర్వేషన్‌కు సంబందించిన బిల్లును ఏకగ్రీవ తీర్మానం చేసి పంపినప్పటికీ కేంద్రం ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. చేవెళ్ల స్వామి సార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి స్థానిక నాయకులు ఇస్నాతి ప్రవీణ్ కుమార్, ఇస్నాతి మల్లేష్, ఇస్నాతి శివకుమార్, జొన్నాడ శ్రీశైలం గౌడ్, పి. శ్రీనివాస్ పి శేఖర్ సింగారం మధు కుమార్ సింగారం రాజు తదితరులు పాల్గొన్నారు..

# గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వండి

గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

భూ పోరాటం వర్ధిల్లాలి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీలోని భూపోరాట కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో 44 నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఇండ్ల పట్టాల కోసం భూ పోరాటం నిర్వహిస్తున్నారని భూపో రాట కేంద్రంలో మంచినీళ్లు కరెంటు మౌలిక సదుపాయాలు లేకున్నా మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తున్న ప్రభుత్వం కానీ అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ పట్టించుకోవడం లేదని ఎలక్షన్లు జరుగుతున్నప్పుడు మాత్రమే పేదవాళ్లు, పేద వారి ఓట్లు గుర్తుకు వస్తాయని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం నిరు పేదల కోసం ఆలోచన చేసి గో పోరాట కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని లేనిచో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి బాబురావు ఎలీషా యాదగిరి పాపయ్య పెంటయ్య లలిత భాగ్యమ్మ వెంకటమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# భయభ్రాంతులకు గురిచేసి రైతుల భూములను లాక్కొన్నారు

3వ రోజుకు చేరిన నిరవధిక నిరాహార దీక్ష.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బోడకొండ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు వరుసగా 91 నుండి 195 వరకు మొత్తం విస్తీర్ణం సుమారుగా 2 వేల ఎకరాల గిరిజన రైతులు భూమిని స్వాతంత్రం పూర్వం నుండి దాదాపు 200ల సంవత్సరాల క్రితం ఒక దట్టమైన అడవిని చదును చేసి సాగుకు అనుకూలంగా మార్చుకొని జీవనం కొనసాగిస్తున్నారు. 1975 సంవత్సరం తరువాత నిజాం రాజుల వారసులు గిరిజన రైతులకు ఎకరానికి 50/-, 100/-, 200/- రూపాయల చొప్పున నగదు తీసుకొని వారికి సాదా బైనామా రూపంలో పట్టా పత్రాలు రాసి ఇచ్చారు. నిరక్షరాస్యులైన గిరిజన రైతులు ఇవే మా పట్టా పత్రాలు అనుకొని సాదా బైనమాను ఆర్ఓఆర్ చట్టం ప్రకారం రెవెన్యూ రికార్డులలో నమోదు పరచుకోలేదు. 1994 సంవత్సరంలో నిజాం వారసులు కేవీపీ సుబ్బయ్య, శ్రీధర్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తిరిగి సేల్ డీడ్ రూపంలో అమ్మేయడం జరిగింది. 2022 సంవత్సరంలో కెవిపి సుబ్బయ్య, శ్రీధర్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పోలీసు బలగంతో భూముల పైకి వచ్చి గిరిజన రైతులపై కేసులను బనాయించి వారిని భయభ్రాంతులకు గురిచేసి రైతుల స్వాధీనంలో ఉన్న భూములను లాక్కొని మొత్తం కంచె వేశారు. తమకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వం వెంటనే స్పందించి తమ భూములు తమకు తిరిగి దక్కేవరకు ఎల్లమ్మ తండా గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో సభావాట్ వస్రం నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, బాలు నాయక్, గోపీనాథ్ నాయక్, మంగమ్మ, బల్సేట్ నాయక్, బాలు నాయక్, రఘునాయక్ గిరిజన భూభాధితులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

బి అర్ ఎస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. జూబ్లీహిల్స్‌లో జరుగనున్న ఉప ఎన్నిల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అత్యధిక మెజారితో గెలుపు ఖాయం మని మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు.చేతకాని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి ఉన్నారని,ఇక నుంచి ఫార్మాట్ ఏదైనా ప్రతీ ఎన్నికల్లో విజయం సాధించేది బీఆర్ఎస్ పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు.మహిళలు, వయోధికులు,దివ్యాంగులకు ఇస్తామన్న పింఛన్లు ఇవ్వడం లేదని, రైతు భరోసా,రుణమాఫీ, ఉద్యోగ కల్పన, విద్యార్థినులకు స్కూటీ ఇవ్వకుండా మభ్యపెడుతున్నదని దుయ్యబట్టారు. మోసకారి కాంగ్రెస్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, 22 నెలలు అయినా ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ 10 ఏళ్లలో తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధిలో దేశంలోనే అగ్రభాగన నిలిపారని గుర్తు చేశారు.మాగంటి సునీత అత్యధిక మెజారితో గెలవడం ఖాయం అన్నారు.

# కోనాపూర్ పాఠశాలకు స్వచ్ఛ హరిత విద్యాలయ5 స్టార్ రేటింగ్



**అక్షర విజేత. కమ్మర్ పల్లి :** కమ్మర్ పల్లి మండలంలోని కోనాపూర్ పాఠశాల స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్ కు ఎంపిక అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సురక్షితమైన తాగునీరు, వాన నీటి సంరక్షణ పథకం, మరుగుదొడ్లు, పరిశుభ్రత వినియోగం, భోజన పథకం నిర్వహణలో పరిశుభ్రత పాటించడం పాఠశాల పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు పాఠశాల ఎకో క్లబ్ ఏర్పాటు కంపోస్ట్ ఎరువు తయారీ మొదలైన అంశాలను పరిగణన లోకి తీసుకొని ఆన్లైన్ ప్రశ్నావళి ద్వారా ఎంపిక చేశారు. 125 మార్కుల కు గాను కోనాపూర్ పాఠశాలకు 115 మార్కులు రావడంతో స్టార్ రేటింగ్ కు ఎంపికైంది. ఉపాధ్యాయులందరి సమిష్టి కృషి వల్ల 5 స్టార్ రావడం జరిగిందని తెలిపారు.

# పేదలకు ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ.



**అక్షర విజేత: వనపర్తి ప్రతినిధి :** వందేళ్లలోదేశ పేదలకు, బాధితులకు ప్రశ్నించటం, పోరాడటం నేర్పిందే సిపిఐ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి శ్వేతా నగర్ కామ్రేడ్కటికనేని గోపాల్ రావు భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కే%తీస్ర% శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కామ్రేడ్ బాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ.. వందేళ్లలో సిపిఐ ఏమిచ్చిందని కొందరు విమర్శ చేస్తుంటారని, పేదలకు బాధితులకు ప్రశ్నించటం పోరాటం న్యాయం పొందటం నేర్పింది సిపిఐ మాత్రమే అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా కష్టజీవులకు అండగా సిపిఐ పోరాడి వారి కనుకూలంగా చట్టాలను తెచ్చిందన్నారు.ఖమ్మంలో డిసెంబర్ 26న సిపిఐ వందేళ్ళ విజయోత్సవ సభ జరగనుంది అన్నారు. దేశ స్వాతంత్ర కోసం, తెలంగాణ విముక్తి కోసం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ప్రజా పోరాటాలతో పేదలకు భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ,ఉపాధి హామీ పథకం, వంటి వాటి ని ఎన్నో సాధించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు కనీస వేతనం వంటి చట్టాలు సాధించిందన్నారు. వందేళ్ళ విజయోత్సవ నేపథ్యంలో సాధించిన విజయాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించేందుకు గద్వాల జోడేఘాట్ బాసర నుంచి ప్రచార జాతాలు బయలుదేరి డిసెంబర్ 26న జరగనున్న విజయోత్సవ సభకు చేరుకుంటాయన్నారు.గద్వాల నుంచి బయలుదేరిన వనపర్తి జిల్లా లో 6 మండలాలు, నారాయణపేట3, మహబూబ్నగర్ 4, గద్వాల్ 2, నాగర్ కర్నూల్ 6 మండలాలలో పర్యటించి ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో సిపిఐ విస్తరణకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రజా పోరాటాల్లో సిపిఐ ప్రత్యేక పాత్రను ప్రజలు గుర్తించారన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు వివరించి ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు.

**మూడు లక్షల మందితో వందేళ్ల విజయోత్సవ సభ**

ఖమ్మంలో మూడు లక్షల మందితో విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం లో నుంచే 80 వేల మంది పాల్గొంటారన్నారు. వనపర్తి జిల్లా నుంచి 300 మంది ఖమ్మం విజయోత్సవ సభలకు హాజరవుతారన్నారు. వందేళ్ళ ఉత్సవ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరై సందేశాలు ఇస్తారన్నారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఖమ్మం లో వందేళ్ళ సభ జరుగుతుందన్నారు. ప్రజల మధ్య మతం పేరుతో ఐక్యతను దెబ్బతీసే ఆర్ఎస్ఎస్ కూడా వందేళ్ల సభను జరుపుకోబోతోందన్నారు. విప్లవ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వచ్చిన నక్సలైట్లు దశలవారీగా ప్రభుత్వానికి సరెండర్ అవుతూ ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేసే సిపిఐ వందేళ్ళ ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, రాబర్ట్, మోషే, శ్రీహరి, రవీందర్, గోపాల్, గోపాలకృష్ణ, కుతుబ్ కుర్మయ్య, కృష్ణవేణి, గీత తదితరులు పాల్గొన్నారు.ం

# మా భూముల మాకే కావాలి

దేవుని పేరుతో జీవనోపాధి భూములు లాక్కోవడం అన్యాయం

ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరి మార్చుకోవాలి

బలవంతంగా భూములు లాక్కుంటే మాకు సావే చరణ్యం

విలేకరుల సమావేశంలో ఖమ్మం 15వ డివిజన్ అల్లిపురం దళిత రైతుల ఆవేదన







**అక్షర విజేత ఖమ్మం:-** మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్, దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళితులు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. అట్టి భూమి తప్ప మాకు వేరే భూమి లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు సావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు, గద్దల వెంకటరమణ, కొండ అమేల్యమ్మ, బర్ల రవి, బర్ల ఫ్రాన్సిస్, జొన్నలగడ్డ లలిత, ఆమడాల రోజమ్మ బర్ల కోటేష్, షేక్ మీరాబి, మద్దె పుల్లమ్మ, పి లలితమ్మ, గొర్రెముచ్చు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమి సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

గాయత్రి కంటి ఆసుపత్రి వారిచే మెగా కంటి వైద్య శిబిరం

ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ వారికే స్వచ్ఛంద రక్తదాన శిబిరం







**అక్షర విజేతమెంటాడ:** మెంటాడ మండలం పెద్ద మేడపల్లి గ్రామంలో గైరమ్మ సంబరాలు సందర్భంగా రెడ్డి వీధి యువత మరియు మాతృభూమి సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఎన్.ఆర్.ఐ హాస్పటల్ వారి వైద్య పర్యవేక్షణలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి. వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సురేంద్ర మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణాపాయములో ఉన్న రోగులకు ప్రాణదాతలు అవ్వడమే కాకుండా సమాజ స్పూర్తి కలిగిన వారు అవుతారని అని అన్నారు. అన్ని దానాలు కన్నా రక్తదానం గొప్పదని అన్నారు. కంటి పరీక్షలు చేసిన వారిని గాయత్రి హాస్పిటల్ కు తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఆస్పటల్ వైద్యులు డాక్టర్. అభినయ్ నాయుడు ఎం డి, డాక్టర్ ప్రసన్నకుమార్ ఎంఎస్, డాక్టర్ బి. శివాజీ ఎంఎస్, ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు, మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, మెంటాడ మండల మాతృభూమి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు సిరిపురం జగదీష్, రాజారావు, పెదమెడపల్లి గ్రామ యువత సిరిపురం కిషోర్, బర్ల అచ్చం నాయుడు, రెడ్డి మహేష్, రెడ్డి రమేష్,, మరడ వెంకటరమణ, రెడ్డి శివ, సిరిపురం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# కొండబాలశ్యామ్ కిశోర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



**అక్షర విజేత ఖమ్మం:-** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు కొండ బాల కరుణాకర్ సోదరుడైన కొండ బాల శ్యామ్ కిషోర్ ఇటీవల మరణించడం జరిగింది వారి కర్మకాండలకు వారి స్వగృహమైన తిరుమలాయపాలెం గ్రామానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు గుత్తా సీతయ్య వడ్డె%శీ%.విజయ్ చందూరి రాజరాజేశ్వరి తదితరులు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పోలీస్ కమిషనర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి సహాయ సహకారం కావాల్సిన ఇంకా, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఎలాంటి సమస్యలు ఉన్నను నా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి, ఎన్ఐబి ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ ఆరిఫ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకిల్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో ఘనంగా ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. చందుపట్ల రాజిరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జీవితంలో ముందుకు సాగాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేసి పాటు పాడే రీతిలో కొనసాగి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలోతేదీ 22. 10. 2025. ంకమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ బజ్జన్న , డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, ఎండి రంజాన్, నల్లెల్ల కుమారస్వామి, బుడిమే రాజయ్య, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, యూత్ కాంగ్రెస్ మాజీ పరకాల పట్టణ అధ్యక్షులు మచ్చ సుమన్, కాంగ్రెస్ నాయకులు చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు రవి, గొట్టే రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్కం వసంత, కోడెపాక సాయికృష్ణ, రంగు బాబు, ఎండి రఫీ, ఒంటేరు శివ, సూరమళ్ళ కిషోర్, పోచంపల్లి నాగరాజు, మంద వెంకటేష్, చెరుపెల్లి అరుణ్, బోయిని అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి శాలువాలతో సన్మానం

వార్డు 1 కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని బుధవారం వార్డు 1 అధ్యక్షుడు కొమ్మగోని మారుతీ గౌడ్ పికెట్ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకుల సానుభూతి, స్నేహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సేవే తన ప్రాధాన్యం అని, ప్రతి బస్తీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, ఫరూక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ





జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ ఆదేశాల మేరకు

**అక్షర విజేత కృష్ణ :** ప్రజలకు పోలీసుల సేవలు , పెండ్లి పోలీసింగ్ ప్రాముఖ్యత పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసులు విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో ఎస్పై నవీద్ పోలీసు సిబంది ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఇన్వైట్ చేసి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగులు వేలులో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ గురించి తదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు పోలీసు అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహసశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము వేడుకలు



మహా అన్నదానం , పలు సేవా కార్యక్రమాలు , నగర సంకీర్తన (శోభాయాత్ర).

వికాస తరంగిణి ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము సందర్భంగా జడ్పీ సెంటర్ పోలాస్ నందు వికాస తరంగిణి ఖమ్మం వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనాధాశ్రమలకు నిత్యవసర సరుకులు , సామాగ్రి పంపిణీ చేసామని అన్నారు . సుమారుగా ఈ అన్నదానం కార్యక్రమంలో 700 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు . శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు



సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు . పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం , అంద విద్యార్థులకు చదువు చెప్పించడం , అల్లంపల్లి ప్రాంతంలో ట్రైబల్స్ పిల్లల కోసం స్కూల్లు , కాలేజీలు కట్టించి ఉచిత విద్య వసతులు ఏర్పాటు చేయడం , వేదం నేర్చుకునే విద్యార్థులకు వేద పాఠశాలలు ఏర్పాటు చేయించడం అలాగే కొన్ని లక్షల మందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యం అందించడం వంటి కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తున్న శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి జన్మదిన వేడుకలను మన ఖమ్మంలో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు . ఈ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నగర సంకీర్తన (శోభాయాత్ర) కూడా నిర్వహించామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పోట్ల మాధవ రావు , సిరం కృష్ణ ప్రసాద్ , పారేపల్లి లక్ష్మీనారాయణ , అరవపల్లి మల్లికార్జున , ఉషా కన్య , రాధా ,




నాగమణి తదితరులు పాల్గొన్నారు .

# ఏకశిలా కెమికల్ లిమిటెడ్ యూనిట్ వన్ లో దారుణం

ఏకశిలా కెమికల్ లిమిటెడ్ యూనిట్ను వెంటనే మూసివేయాలంటూ స్థానికులు మరియు కార్మికులు డిమాండ్..

అనుమతులు లేని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏకశిలా కెమికల్ కంపెనీని వెంటనే మూసివేయాలంటూ తీవ్రంగా అగ్రహం చెందుతున్న తోటి కార్మికులు...

బడా నాయకుల అండతో జరుగుతున్న మోసాలను అక్రమ కేసు నమోదు చేస్తున్న ఏకశిలా యజమాన్యం..




**అక్షర విజేత, ఉప్పల్ నాచారం :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాణిక్చంద్ చౌరస్తా సమీపం ఏకశిలా కెమికల్ లిమిటెడ్ యూనిట్ వన్ లో ప్రజలకు హాని కలిగించే కెమికల్స్ తయారు చేస్తున్నాడని,ఆ కెమికల్స్ వాసన వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు నాచారంలోని ఏకశిలా కెమికల్స్ లిమిటెడ్ యూనిట్ వన్ లో తప్పిదాలు జరుగుతున్నాయని ప్రశ్నించినందుకు ఉద్యోగస్తులను తొలగించడంతో శివప్రసాద్, ప్రవీణ్ అనే వ్యక్తులు కంపెనీ ముందు ఆందోళనకు దిగారు.తాము తయారు చేసిన ఇల్లీగల్ లిక్విడ్స్ గూర్చి ఏకశిలా కెమికల్స్ లిమిటెడ్ యూనిట్ అఫీషియల్ వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగింది. అయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు ఇతర సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అంటూ తీవ్రంగా మండిపడుతున్నారు వెంటన.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి యత్నం...

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుడు చోరీకి యత్నించాడు బ్యాంకుకు ఉత్తరం వైపు ఉన్న కిటికీ ఊచలనం తొలగించి దొంగ బ్యాంకులోకి ప్రవేశించాడు ముందుగా క్యాషియర్ క్యాబిన్ లోని డ్రా లో డబ్బుల కోసం వెతకగా ఇలాంటి డబ్బు లభించకపోవడంతో ఎక్కడుంది అకౌంటెంట్ టేబుల్ వద్దకెళ్లి అక్కడ ఉన్న డ్రాలో వెతికాడు నా ఫలితం లేకపోవడంతో నేరుగా మేనేజర్ గదిలోకి వెళ్లి అక్కడ ఉన్న సీసీ కెమెరాల వైర్లను తొలగించి బ్యాంకు లాకర్ గది తాళం పగలగొట్టే ప్రయత్నం చేశాడు. దాంతో బ్యాంకులో ఉన్న సెక్యూరిటీ అలారం మోగడం తో పాటు మేనేజర్ సెల్ కు సెక్యూరిటీ అలారం రావడంతో అప్రమత్తమైన మేనేజర్ దేవరకొండ శ్రీకాంత్ వెంటనే క్యాషియర్ ప్రసాద్ ను అప్రమత్తం చేసి బ్యాంకు వద్దకు వెళ్లి గమనించాలని ఆదేశించారు హుటాహుటిన ప్రసాద్ బ్యాంకు వద్దకు చేరుకోగా అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి బ్యాంకు ఉత్తరం వైపు ఉన్న కిటికీ నుంచి బయటకు దూకి పారిపోయాడు దాంతో ప్రసాద్ వెంటనే 100 డయల్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు బ్యాంక్ పోలీస్ సిబ్బంది బ్యాంకు షెటర్ తాళాలు తెరిచి బ్యాంకు లోపలికి వెళ్ళి పరిశీలించగా ఉత్తరం వైపు ఉన్న కిటికీ ఊచలు తొలగించి కిటికీ అద్దాలు పగలకొట్టి దొంగ బ్యాంకులోకి ప్రవేశించినట్లు గుర్తించారు క్యాషియర్ అకౌంటెంట్ తోపాటు మేనేజర్ గదులను పరిశీలించారు లాకర్ తాళం పగలగొట్టే



ప్రయత్నం చేసినప్పటికీ సెక్యూరిటీ అలారం మోగ టంతో దొంగ పారిపోయినట్లు గుర్తించారు వెంటనే సమాచారం అందుకున్న ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ రెబ్బెన సిఐ సంజయ్ ఎస్సై వెంకటకృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమర్పించారు దొంగ బ్యాంకు లోపలికి ప్రవేశించిన తీరు లోపల చోరీకి ప్రయత్నించిన వివరాలను తెలుసుకున్నారు దొంగ ఆచూకీ తెలుసుకునేందుకు వెంటనే క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ ను రప్పించి వేలిముద్రలు ఆధారాలను సేకరించారు దొంగ ను పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు అయితే ఈ ఘటనలో బ్యాంకు లో నుండి ఎలాంటి డబ్బు గాని బంగారం గాని చోరీకి గురి కాలేదనీ బ్యాంకు మేనేజర్ అందించిన



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వెంకటకృష్ణ తెలిపారు

# దళితుల భూముల్లో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలి: నాగరాజ్

దళితుల భూములను కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి

దళితుల భూములకు రక్షణ కల్పించాలి: నాగరాజ్

ఆక్రమణలపై అధికారులు కొరడా విధించాలి..!

**అక్షర విజేత,కమలాపూర్ :** దళితుల భూముల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని బాధితుడు ఓస్కుల నాగరాజ్ కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నాగరాజ్ మాట్లాడుతూ కమలాపూర్ సర్వేనెంబర్ 35 బి లో వారసత్వంగా సంక్రమించిన భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని తప్పుడు రిజిస్టర్ పత్రాలు చూపిస్తూ సర్వేనెంబర్ వేరొకటి వేసుకొని తమ సర్వే నెంబర్లు భూమిని ఆక్రమించుకున్నారని ఆవేదన చెందారు. న్యాయం కోసం ప్రశ్నిస్తే తన తల్లిని తనను కులం పేరుతో




దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సుమారు 70 సంవత్సరాలుగా భూమిపై హక్కు కలిగిన మాకు న్యాయం చేయాలన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీఓ, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. అక్రమ నిర్మాణాలు ఆపేయాలని తన తల్లి ప్రశ్నిస్తే చెప్పుతో దాడి చేసి ఓ మహిళ నీచ పదజాలంతో దూషించిందని పోలీసులకు ఫిర్యాదు చేశామని వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని కొన్ని కుటుంబాలు ఆక్రమించుకున్నాయని వారిపై చర్యలు చేపట్టి వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఆవేదన చెందారు..

# విద్యాలయం దేవాలయం తో సమానం

విద్యార్థుల భవిష్యత్తు కోసంవారి భవితవ్యం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అబ్దుల్లాపూర్ మెట్ లోని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని డిగ్రీ పూర్తి చేసుకున్న వందలాది మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. అంతకు ముందు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘన స్వాగతం పలికి కళాశాల ఆవరణలో మొక్కను నాటడం నాటారు. విద్యార్థుల తాగునీటి సమస్య దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అధ్యాపకులకు కృష్ణ వాటర్ మంచినీరు సరఫరా అందించే నల్లాను ఏమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1998 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో ఏమ్మెల్యే గా ఉండి 10 ఎకరాల స్థలంలో సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. కళాశాలలో ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తానని విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు కంపెనీలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. డిప్లమా విద్యార్థులకు మంచి అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం విద్య కి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, కేవలం 2 సంవత్సరాలలోపే దాదాపు 150,000/- ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. భారత భవిష్యత్తు నగరంలో అనేక కంపెనీలు రాబోతున్నాయని మన ప్రాంతం అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగముని నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, బుర్ర మహేందర్ గౌడ్, బింగి దేవదాస్ గౌడ్, చంద్రం గౌడ్, రమేష్ గౌడ్, ఉషయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టిఓ చెకపోస్ట్ మసివేత




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడెబాల్లూరు గ్రామ చెకపోస్ట్ ను తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణ చెక్పోస్టును మూసివేయనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి మేఘా గాంధి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రవాణా చెక్పోస్టులను మూసివేస్తూ ఆదేశాలు జారీ చేసిందని అక్టోబర్ 22 సాయంత్రం 5గంటల నుండి చెక్పోస్టులు మూసివేసినట్లు తెలిపారు. చెక్పోస్టుల దగ్గర ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్, రికార్డులు జిల్లా కేంద్రానికి తరలించినట్లు తెలిపారు

# కొడవల్ల నాగమణి కుటుంబానికి అండగా భూక్యా సురేష్ నాయక్




**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల నాగమణి కాన్సర్ కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ దృష్టికి తీసుకు వెళ్ళగా వారి స్వగృహం ఇందిరమ్మ కాలనీ నందు వెళ్లి అర క్వింటా బియ్యం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, శ్రీను, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# కుంరం భీం ఎడ్ల కొండు 125వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ మండలం బుధవారం రోజు రౌట సంకపల్లి గ్రామంలో జరిగిన కుంరం భీం ఎడ్ల కొండు 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ కోవ లక్ష్మి బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి పాల్గొన్నారు జెండా పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం కుంరం భీం ఎడ్ల కొండు విగ్రహాలకు దండ వేసి నివాళులు అర్పించారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

గిరిజన తెగల హక్కుల కోసం జల్-జంగల్-జమీన్ కోసం పోరాడిన కుంరం భీం ఎడ్ల కొండు ఆదర్శాలను ప్రస్తుత పాలకులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఆయన చూపిన మార్గంలో హక్కుల పరిరక్షణ కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం మనమంతా ఐక్యంగా పోరాడాలి కుంరం భీం ఎడ్ల కొండు ఆశయాలను నిజం చేయడమే మనం వారికి అందించే నిజమైన నివాళి అని యువతకు పిలుపునిచ్చారు కుంరం భీం జన్మించిన ఈ రౌట సంకపల్లి గ్రామానికి మరింత గుర్తింపు తెచ్చేందుకు వారి చరిత్ర భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా కృషి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డి డి రమాదేవి సిడం అర్జు మాస్టర్ మాజీ సర్పంచ్ కిష్టయ్య సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ అరిగేలా నాగేశ్వర్ రావు బలరాం నాయక్ గుణవంత్ రావు కుంరం భీము వారసులు కుంరం వెంకటేష్ కుంరం రాము కుంరం సితారాం కుంరం అంబారావ్ పెద్దలు యువకులు మహిళలు మరియు వివిధ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా స్కూల్ పిల్లలకు దుస్తుల పంపిణీ



**అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని నారాయణపూర్ మరియు కొమరవెల్లి గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఇనుకొండ కమల్ నాథ్ రెడ్డి ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తన పుట్టినరోజు సందర్భంగా దుస్తుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రతి పిల్లవాడికి విద్యా అనేది చాలా ముఖ్యం పేదలకు అయినా ధనికుడికైనా సమానంగా అందేది ఒక విద్య మాత్రమే అన్నారు. పేదరికం జయించేది ఒక విద్య వల్ల సాధ్యమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రవేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చి తిద్దడం జరిగిందని అన్నారు. రాను రాను ప్రభుత్వ పాఠశాలలోనే తల్లిదండ్రులందరూ చదివించడానికి ఇష్టపడతారు అన్నారు

# కేసీఆర్ చేసిన అభివృద్ధి సునీతమ్మ గెలుపుకు మలుపు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

ఎల్లారెడ్డి గూడలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ప్రచారం

పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి



**అక్షర విజేత, షాద్ నగర్ :** కేసీఆర్ హైదరాబాద్ నగర అభివృద్ధిలో తెచ్చిన మార్పును ప్రపంచమే గుర్తిచ్చిందని, భారతదేశంలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపింది, కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి సునీతమ్మను గెలిపించాలని సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడలో పోలింగ్ భూత్ లలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్స్ మాజీ కార్పొరేటర్లు, హేమ షామల, మహేష్ యాదవ్, శైజాన్ శేఖర్, దేవేందర్ రెడ్డి, ప్రభు దాస్ భూత్ ఇన్చార్జులు కోఆర్డినేటర్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎస్ కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే..

ఆయన కుటుంబానికి బిజెపి పార్టీ అండగా ఉంటుంది



**అక్షర విజేత నిజాంబాద్ సిటీ :** రౌడీ షీటర్ రియాజ్ చేతిలో దారుణంగా హత్యకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందటం ఆయన కుటుంబాన్నికి, పోలీస్ కుటుంబానికి ప్రత్యేకంగా ఆయన కుటుంబానికి తీరని లోటని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఆయన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి వెళ్లి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇలాంటి చర్య దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఓ కానిస్టేబుల్ ని రౌడీషీటర్ రియాజ్ దారుణంగా హతమార్చడం తీవ్ర బాధను కలిగించిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ రౌడీ షీటర్ల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆయన కుటుంబం కి బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎప్పుడు ఇలాంటి ఇబ్బందు ఉన్న తన దగ్గరికి వచ్చి నిర్భయంగా అడిగితే సాయం చేయడానికి ముందు వరుసలో నిలబడతానని అన్నారు. అలాగే ప్రమోద్ పెద్ద కుమారుడు చదువు నిమిత్తం పదో తరగతి వరకు ఉచితంగా అందుకు అయ్యే ఫీజు ఖర్చులు ఇతర పుస్తకాల ఖర్చులు మొత్తం తానే భరిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో మద్యపానం, గంజాయి నిషేధం బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ...






**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండ నుంచి ఎన్ఎస్ఎస్ యూనిట్లు I &II విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఆరవ రోజులో భాగంగా ముదిగొండ గ్రామంలో మద్యపానం నిషేధం, గంజాయినీ తీసుకోవడం వలన కలిగే నష్టాలు అలాగే బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్లు ,హై స్కూల్ టీచర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వి. మకట్లాల్ ఎస్కే.ఆరిఫా మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

యువత విద్యను మెరుగుపరుచుకునే సదస్సు



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండల కేంద్రం లో వెంకటాపురం గ్రామం లో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో యువత విద్యను మెరుగుపరుచుకునే అవకాశాల గురించి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు కళాశాల లెక్చరర్ రామకృష్ణ పాల్గొనడం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా కాలేజీకి రావాలని చదువు పట్ల శ్రద్ధ కలిగి మంచిగా చదువుకోవాలని తెలియ చేశారు. డైరెక్టర్ లూర్థు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితం లో లక్ష్యం ఉండాలని అది సాధించే వరకు పట్టుదలతో ఉండాలని తెలియ చేశారు. అలానే యువత మొబైల్ ఫోన్ లకు దూరం గా ఉండాలని మంచిగా చదువుకుని అందరూ మంచి స్థాయి లో ఉండాలని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశారు. కళాశాల విద్యార్థులు తొంబై మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి కళాశాల లెక్చరర్స్ మరియు కాఫెడ్ సంస్థ వెంకటాపుర%శీ% కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ భాస్కర్ ఇందిరా ఉష పద్మ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు









జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి.

వైరాలో రోడ్డుపై సీవరేజి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.

పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు.

ప్రమాదాల నియంత్రణకు ఎన్.హెచ్. పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్.



**అక్షర విజేత ఖమ్మం:-** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు, వైరా, సతుపల్లి, మధిర, ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం -కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో ఇంకుడు గుంత నిర్మించి, రోడ్డుపై సీవరేజి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, ఎన్.హెచ్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా అక్టోబర్ 24న బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ విజిట్ చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29 నాటికి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో పాఠశాలల వద్ద ఉన్న రోడ్లపై స్కూల్ జోన్, గో స్లో రేడియం స్టిక్కర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల గేట్ వద్ద వారి సిబ్బంది ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. నగరంలో ఉన్న బస్ బే లను ఆడిట్ చేసి పాదచారులకు ఉపయోగకరంగా తయారు చేయాలని అన్నారు. నగరంలో వాణిజ్య వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను వారికి అప్పగించాలని అన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన సంఘటనలు గుర్తించి వారికి చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధనలు, ఏఐ సాంకేతిక వినియోగం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్ లో అవసరమైన చికిత్స వెంటనే అందించి మనుషుల ప్రాణాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు తప్పకుండా వెలగాలని, నగర ప్రాంతంలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండడానికి వీలు లేదని అన్నారు. రోడ్లపై ఎక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేదని, దీనికి సంబంధించి లారీ డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ రవాణా అధికారినీ ఆదేశించారు. దానవాయిగూడెం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే స్టార్ట్ చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. భారీ వాహనాల వల్ల జిల్లాలో 18 చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటిలో మొదటి దశలో 5 రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో 17 హిట్ అండ్ రన్ కేసులు జరిగాయని, వీరికి బీమా ప్రకారం పరిహారం అందేలా చూడాలని, మన దగ్గర ఎక్కడ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.

**పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ**

ఎన్.హెచ్. కనెక్టింగ్ రోడ్డు, టీ-జంక్షన్ వద్ద ఎన్.హెచ్. తరపున రంబుల్ స్ట్రిప్స్, ఆర్ అండ్ బి/ పంచాయతీ రోడ్ల పై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పార్కింగ్ లేకుండా నూతన పాఠశాలలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వవద్దని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల పార్కింగ్ స్పేస్ గుర్తించాలని లేని పక్షంలో భవిష్యత్తులో అనుమతుల రెన్యువల్ నిలిపివేయాలని అన్నారు.

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ**

నేషనల్ హైవే వద్ద జరిగిన ప్రమాదాల దృష్ట్యా బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి సమీపంలో గల ఆసుపత్రు లకు మ్యాచ్ చేయాలని, అక్కడ ట్రామా సెంటర్ ప్రాథమిక సేవలు అందేలా చూడాలని అన్నారు.

**ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ**

వర్షాల అనంతరం నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్లపై ఏర్పడిన 470 గుంతలను గుర్తించి ఇప్పటి వరకు 350 పూడ్చి వేత పూర్తి చేశామని అన్నారు. 6 ప్యాకేజి లలో టెండర్లు ఫైనల్ చేసి పనులు చేపట్టామని, కోల్డ్ మిక్స్ సాంకేతికతో తాత్కాలికంగా రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు. నగరంలోని 16 కిలోమీటర్ల ప్రధాన రోడ్లలో నేషనల్ హైవే తరహాలో లైన్ మార్కింగ్ , జిబ్రా క్రాసింగ్ వేయడం జరుగుతుందని, దీనికి టెండర్లు పిలిచామని రెండు నెలల్లో ఈ పని పూర్తి చేస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, విద్యా సంస్థల సమీపంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫుట్ పాత్ పై పాదచారులు ప్రయాణించేలా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, నేషనల్ హై వే పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్టీఓ, పోలీసు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటానమస్ కాలేజీల ఆగడాలను అరికట్టాలి

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ ఘరానా మోసాలు అడ్డుకోవాలి..

జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు ఎరవెల్లి జగన్,



**అక్షర విజేత: హైదరాబాద్ :** జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని అటానమస్ కాలేజీల ఆగడాలను రోజు రోజు పెరిగిపోతున్నాయి విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలో బి . టెక్ 4వ. సంవత్సరంలో 120 మంది గాను సుమారు 70 మందికి గ్రేస్ మార్కులు పేరిట డబ్బులు వసూలు చేసి అందరిని పాస్ చేయడం జరిగింది కావున ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క యూజీ అటానమస్ స్టేటస్ రద్దు కోసం యుజిసి కి లేటర్ రాయాలి, జెఎన్టియు యూనివర్సిటీ ఉన్నదా అధికారులు అఫిలియేషన్ రద్దు చేయాలి మరియు కాలేజీ 1,2,3 సంవత్సరాల విద్యార్థుల సమాధాన పత్రాలు తెప్పించుకొని యూనివర్సిటీ పరీక్షల విభాగం వారు ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించి ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సెమిస్టర్ యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం మరల చేసి అందులో దాగి ఉన్నటువంటి నిజానికి నిగ్గు తేర్చాలని విద్యార్థి సంఘాల తరపున మేము కోరుతున్నాం అట్లానే ఒక్క ఏసీఈ కాలేజీలోనే ఇంత దందా నడుస్తా ఉంటే సుమారు 90 పైచిలుకు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నట్లు వంటి జేఎన్టీయూ అఫిలియేట్ కింద ఉన్నటువంటి ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎన్ని దందాలు చేస్తున్నాయి.యూనివర్సిటీ పరీక్షల విభాగము యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఎంతో పకడ్బందీగా ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నా గానీ వాళ్ళ కళ్ళు కప్పి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు చేస్తున్నటు వంటి ఘరానా మోసాలను అడ్డుకోవాలని తెలియజేస్తున్నాము అలాగే ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల యొక్క ఈ పాస్ చేసే దందాను అడ్డుకోవడానికి యూనివర్సిటీ మరియు రాష్ట్ర ప్రభుత్వము రెండు కలిసి ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాము ముందుగా ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క అఫిలియేషన్ రద్దు చేయాలి,యూజీసీ అటానమస్ ను రద్దు చేయాలని అఫిలియేట్ యూనివర్సిటీగా యుజిసికి రికమండేషన్స్ పంపించాలి మరియు ఇటువంటి నీచమైన, హేమైనా చర్యకు పాల్పడుతున్నటు వంటి గోపాలకృష్ణమూర్తి పైన క్రిమినల్ చర్యలకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాము. యూనివర్సిటీ వారు దీన్ని చాలా లోతైన విశ్లేషణ చేసి విచారణ చేసి ఇంకో సారి ఏ కళాశాల యాజమాన్యాలు ఇటువంటి దందాలు చేయకుండా కట్టు దిట్ట మైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞతేజ, జవ్వాజి దిలీప్, ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్, తేజ, శ్రవణ్,సుజయ్,రంజిత్, శ్రీను, నిహాన్, రాజ్ కుమార్,శ్రీనికేతన్,ఆనంద్,ధనుంజయ్, సాయి రామ్, ఆదిత్య

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం...










**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు బుధవారం ఉదయం 12 గంటలకు పోలీస్ అమరవీరులకు అధ్యక్షుడు ఎనిమిటి సభ్యులతో కలిసి అమరుల పటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారని, భారత చైనా సరిహద్దులోని అక్షయ్ చిన్ ప్రాంతంలో 16 అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచి పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ అమర జవానుల త్యాగాలకు ప్రతికగా మన మధ్య నిలిచి ఉందని, దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటాము. 1959 అక్టోబర్ 21న డిఎస్పి కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలాలు సియాచేన్ భూభాగ ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పి దళం ఆట స్ప్రింగ్ ప్రాంతంతో దీటుగా ఎదురొడ్డు పోరాడింది ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈరోజు గుర్తించుకొని నివాళులు అర్పించాలని అన్నారు. అలాగే బుధవారం సాయంత్రం 6 గంటలకు మీనాక్షి చౌరస్తా నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీస్ అమరవీరుల కు నివాళు లర్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, ఆర్మీ శ్రీనయ్య ,శేఖర్, ఎస్ఎఫ్ఐ వెంకటేష్, కరాటే మాస్టర్స్ గోపి, చైతన్య, జమీర్, మధు, విజయ్, సంతోష్,సాత్విక్, గౌతం, అతి రామ్, భగవాన్, రాము విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా (ఎవరీ చైల్డ్ రీడ్స్) అమలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నెల రోజుల పాటు ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు.

1 నుంచి 5వ తరగతి విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయించాలి.

భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అవగాహనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.






**అక్షర విజేత ఖమ్మం:-** ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఎవరీ చైల్డ్ రీడ్స్ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవరీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు చేస్తూ మౌళిక వసతులు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపుదల చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, మనకు బాగా చదవడం వస్తే గణితం సమస్యలు కూడా సులభంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవరీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. 30 రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. రాబోయే సోమవారం నుంచి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభం కావాలని అన్నారు. బుధవారం విద్యార్థుల చదివే సామర్థ్యాలను యధావిధిగా యాప్ లో నమోదు చేయాలని, తప్పుడు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో నమోదు చేయవద్దని అన్నారు. ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు. పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు.

**కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ**

చింతకాని మండలంలో కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం తీసుకుని మంచి ఫలితాలు సాధించామని, జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సోమవారం నుంచి అమలు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రాథమిక తరగతి విద్యార్థులకు రీడింగ్ సెషన్ ఉండాలని అన్నారు. ఎవరీ చైల్డ్ రీడ్స్ కోర్సు సంబంధించి ప్రతిరోజు ఎంత నేర్పించాలి అనే అంశంపై షెడ్యూల్ అందిస్తామని దానిని తప్పకుండా అమలు చేయాలని అన్నారు. ఎఎవరీ చైల్డ్ రీడ్స్ సమర్థవంతంగా అమలు చేసేందుకు పాఠశాలలో 20 మంది పిల్లలను ఒక టీచర్ పర్యవేక్షించేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఒ ప్రవీణ్, హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరీలలో ఉన్న ప్రతి మొక్కను చిన్న పిల్లలాగా చూసుకోవాలి

ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు చేసిన ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్







**అక్షర విజేత , వెంకటాపూర్, (రామప్ప) :** నర్సరీలో మొక్కలను కంటికి రెప్పలా చిన్న పిల్లలాగా చూసుకోవాలని ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని 10 గ్రామపంచాయతీలలో నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పెద్ద మొక్కలు ఎన్ని ఉన్నాయి చిన్న మొక్కలు ఎన్ని ఉన్నాయి? హోమ్ సీడ్ ఎన్ని ఇచ్చారు, ఎవెన్యూ ప్లాంటేషన్కు ఎన్ని మొక్కలు పెట్టారు వాటిపైన పంచాయతీ కార్యదర్శులను ,ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ మాట్లాడారు.వెంకటాపూర్ ,ఎల్లారెడ్డిపల్లి ,నల్ల గుంట ,లక్ష్మీదేవిపేట,నరసింగాపూర్,లక్ష్మీపురం ,బూరుగుపేట,అడవిరంగాపూర్ ,మల్లయ్య పల్లి, చక్రవర్తి పల్లి గ్రామాలలో ప్రతి నర్సరీని పరిశీలించానని తెలిపారు. ఈ నర్సరీలలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ తోపాటు వచ్చే సంవత్సరంలో ఏమైనా మొక్కలు పనిచేస్తాయి లేవా అని పరిశీలించాను అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలందరికీ ఈకేవైసీ చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. వారి వెంట ఏపీవో మాలో రాజు, ఈసీ జనగం సురేష్, టి ఏ సురేష్, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు నాగరాజు, రమేష్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# దండారీ ఉత్సవాల్లో పాల్గొన్న ఏఎస్పీ చిత్తరంజన్







**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెద్ద సాకడ గ్రామంలో బుధవారం ఆదివాసుల దండారీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన దేవతలకు పూజలు చేసి గిరిజనులతో కలిసి దండారీ నృత్యంలో పాల్గొన్నారు గ్రామస్థులు పోలీసు సిబ్బంది కూడా ఉత్సవాల్లో పాల్గొని ఆనందాన్ని పంచారు ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని ఏఎస్పీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలి: డీపీవో శ్రీనివాస్ అక్షరవిజేత మామడ:గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మామడలో ఆయన పర్యటించారు. పంచాయతీ రికార్డులు, రోడ్లు, మురికి కాలువలు, శేగ్రి గెషన్ షెడ్డు,అంగన్వాడీ కేంద్రం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితరాలను పరిశీలించారు. వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కార్యదర్శికి సూచించారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి మంగేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముద్దారెడ్డి చెరువు కట్టపై సీసీ రోడ్డు పగుళ్లు



చెరువు కట్టపై ఆందోళన తెలిపిన ప్రజా సంఘాలు.

తక్షణ మరమ్మత్తులు వెంటనే చేపడతామని ఇరిగేషన్ డిఈ వెల్లడి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆరుట్ల గ్రామంలో ముద్దారెడ్డి చెరువు కట్టపై సీసీ రోడ్డు పగుళ్లు ప్రమాద హెచ్చరికలు కనిపిస్తున్నాయి. ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ ముద్దారెడ్డి చెరువు సందర్శించి పై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే అధికారులు ముద్దారెడ్డి చెరువు సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరుతున్నాం అన్నారు. ఈ రోడ్డు నల్లగొండ జిల్లా నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు లింక్ రోడ్డు ఈ కట్టకు ఏమైనా ప్రమాదం అయితే మంచాల మండలంలోని చిత్తాపూర్, తాళ్లగూడ, రాయిపోల్, పోల్కంపల్లి చెరువులకు ప్రమాదం ఉంటుంది. అధికారులు అడుగు వెడల్పును చేసి నీరును త్వరగా వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలి, రాగల రెండు మూడు రోజులలో బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల తుఫాను ఉందని వాతావరణం కేంద్రం హెచ్చరిస్తుంది పై ప్రమాదం పొంచి ఉన్నందున అధికారులను వెంటనే స్పందించాలని కోరారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డి ఇ ఆంజనేయులు చేరుకొని పరిశీలించి తక్షణమే ఆరుట్ల గ్రామ సెక్రెటరీ వెంకటేష్ కి తెలిపి రోడ్డు క్రాక్ లలో సిమెంట్ ను నింపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు లాలగారి జంగయ్య, చిందం శ్రీశైలం, జంగయ్య, ఎండి యూసుబ్, అలీ, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై అయ్యప్ప సన్నిదానానికి స్వాముల పాదయాత్ర

ముదిగొండ అజయ్ గురుస్వామి ఆధ్వర్యంలో 45 మంది స్వాములు బయలుదేరారు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శబరిమలై అయ్యప్ప సన్నిదానానికి ఇబ్రహీంపట్నం అయ్యప్ప మాలదారులు పాదయాత్రగా బయలుదేరారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ఆవరణలో ముదిగొండ అజయ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులు 45 మంది స్వాముల బృందం ముందుగా ఇరుముడి పూజ కార్యక్రమం నిర్వహించి, స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నుండి మున్సిపల్ కేంద్రంలోని పలు ఆలయాలు సందర్శించి, శబరిమలై సన్నిదానానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర గురుస్వామి, అజయ్ గురుస్వాములు మాట్లాడుతూ.. గతంలో సువర్ణ భూమి డెవలపర్స్ వారితో పాదయాత్ర చేసేవాళ్ళమని, ఈ సంవత్సరం స్వతహాగా ఇబ్రహీంపట్నం నుండి శబరిమలై సన్నిదానానికి పాదయాత్రకు ప్రణాళిక సిద్ధం చేసి, దాదాపు 1400 కిలోమీటర్లు పాదయాత్రగా బయలుదేరుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమాజం ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ కార్యదర్శి ప్రేమ్ గాంధీ, మహా శాస్త్ర తంత్ర పీఠాధిపతి ప్రదీప్ కుమార్, ఎస్ఏఎస్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దర్శన్, బాలకృష్ణ, గురుస్వాములు వేణు గోపాల్ రెడ్డి, ఈగల రాములు, ఇదులకంటి గోపాలకృష్ణ గౌడ్, ఆర్.సురేష్ గౌడ్, ధనరాజ్, కోటచారీ, రామ్, రాజు, పరమేష్, గండికోట జంగయ్య, అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని తక్కువ అంచనా వేస్తే క్షమించం



మా కార్యకర్తలపై దాడి చేస్తే సహించం.

కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలి.

బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ఘాటు వ్యాఖ్యలు.



**అక్షర విజేత ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీని (బీజేపీ) తక్కువ అంచనా వేస్తే క్షమించేది లేదని, మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు సీతారాం నాయక్ హెచ్చరించారు. “మా కార్యకర్తల వైపు వేలు చూపిస్తే, ఆ వేలు తీసేస్తాం ఖబర్దార్” అంటూ ఆయన కాంగ్రెస్ పార్టీకి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం నాడు బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**కార్యకర్తలపై దాడిని సహించం.**

ఇటీవల బీసీ బంధు సందర్భంగా సత్తుపల్లిలో బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. “మా కార్యకర్తల వైపు వేలు చూపించే వాళ్ల వేలు తీసేస్తాం ఖబర్దార్!” అంటూ హెచ్చరించారు. “జిల్లాలో బీజేపీ బలపడుతోందని కొంతమంది భయపడి మా నాయకులపై దాడులు చేస్తున్నారు. దీనిపై మేము పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌కి వినతిపత్రం అందజేశాం. బీజేపీ కార్యకర్తలు గాయపడినా, బాధ్యులపై కేసులు నమోదు కాలేదు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం” అని ఆయన అన్నారు. సీపీ సునీల్ దత్ కి మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకుని న్యాయం చేయాలని కోరారు. మా కార్యకర్తలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు.

**బీజేపీ జాతీయ స్థాయి క్రమశిక్షణ గల సంస్థ.**

“బీజేపీ జాతీయ స్థాయి క్రమశిక్షణ గల సంస్థ. కార్యకర్తలపై భౌతిక దాడి చేయడం నేరం. మా సహనం పెద్దది కానీ, దానికి పరిమితి ఉంది. పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలి” అని ఆయన అన్నారు.

**కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలి.**

అదేవిధంగా, “బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలి” అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉంటే, ఎస్సీలకు మాత్రం మూడు మాత్రమే ఉన్నాయని, ఈ అసమానతలపై పోరాడటం మానేసి, కాంగ్రెస్ నేతలు ఇతర ముసుగులు వేసుకుంటున్నారని విమర్శించారు. “ఓసీ మంత్రులు నిజంగా సామాజిక న్యాయం నమ్మితే వెంటనే రాజీనామా చేసి బీసీలకు అవకాశం ఇవ్వాలి” అని ఆయన సవాలు విసిరారు.

**ఉత్తర తెలంగాణకు కాంగ్రెస్ ఏం ఇచ్చింది?**

“ఉత్తర తెలంగాణకు కాంగ్రెస్ ఏం ఇచ్చిందో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఇప్పుడున్న మంత్రుల పాత్ర ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. కులబలం, ధనబలం ఉన్నవాళ్లు బీసీలను అణగదొక్కుతున్నారు. ఇది ఇక జరగనివ్వం” అని తీవ్ర విమర్శలు చేశారు.

**బీసీలకు న్యాయం చేయండి**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉద్దేశించి “మీరు మంచి వ్యక్తి. కానీ మీరు కూడా ఎస్సీ బిడ్డనే కదా! బీసీలకు న్యాయం చేయండి. మంత్రివర్గంలో వారికి గౌరవప్రదమైన స్థానాలు ఇవ్వండి” అని సీతారాం నాయక్ విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణలో మార్పు ఖాయం**

“బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌కు దగ్గరగా ఉంది. తెలంగాణలో నిజమైన ప్రజా ప్రభుత్వం రావడం కేవలం సమయ సమస్య మాత్రమే. జూబ్లీహిల్స్‌లో త్వరలోనే మార్పు కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ దుర్వ్యవహారాలకు ఇది మొదటి ముద్దాయిత్వం. ఇకపై ప్రతి దాడికి బలమైన ప్రతిస్పందన ఇస్తాం”అని ఆయన ముగించారు. సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు కాంతి కిరణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంగామల్ల ఆనంద గౌడ్, రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నున్న రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, గుత్త వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, ఎన్ బెనర్జీ, మందడపు సుబ్బారావు, జ్వాల నరసింహారావు, ఆర్ వి ఎస్ యాదవ్, కే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మంగలి ఏసు కుమార్తె వివాహానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్ పి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, కొమ్మ కృష్ణమూర్తి, సత్యనారాయణ రెడ్డి, సాయిరాం, లక్ష్మా గౌడ్ తదితరులు ఉన్నారు.

# పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

విద్యార్థులకు వివరించిన ఎస్సై శ్రీనివాస్ గౌడ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఓపెన్ హౌస్ లో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్, తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి చెప్పారు. అలాగే వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడుతారు తదితర విషయాలను వివరించడమే కాకుండా విద్యార్థులతో వైర్లెస్ సెట్ లో సంబంధిత అధికారులతో మాట్లాడించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై క్లుప్తంగా వివరించి చెప్పారు. పాపన్నపేట పోలీస్ స్టేషన్ లోనే స్మారక స్థూపం ఎందుకు ఏర్పాటు చేశారని విద్యార్థులు అడగగా గతంలో పోలీస్ స్టేషన్ ను నక్సలైట్లు పేల్చివేసి ఐదుగురు ప్రాణాలను బలిగొన్నందున స్మారక స్థూపంగా దీన్ని నిర్మించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో పాటు పోలీసు సిబ్బంది పాపన్నపేట ఉపాధ్యాయులు అంజా గౌడ్, రమేష్, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు : టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే. జానయ్య యాదవ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** : జిల్లా కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వట్టే జానయ్య యాదవ్, మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి, వారి నిజమైన అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత వహించాలనే డిమాండ్ చేస్తూ ఆయన అన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూ, బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం .బీసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిర్లక్ష్యమేనని, బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలి అని జానయ్య యాదవ్, పిలుపునిచ్చారు టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షికంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు. బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా, మా పోరాటం ఆగదు. బీసీలకు వారి గౌరవం, హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది" అని వట్టె జానయ్య యాదవ్, స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

## రామప్ప దేవాలయ సౌందర్యానికి మరియు కట్టడానికి మంత్రముగ్ధులైన ఈ ఆర్ సి చైర్మన్‌లు







**అక్షర విజేత వెంకటాపూర్ (రామప్ప)** : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని పంజాబ్ ఈ ఆర్ సి చైర్మన్ శ్రీ విష్వజిత్ కన్నా దంపతులు మరియు ఉత్తరప్రదేశ్ ఈ ఆర్ సి చైర్మన్ శ్రీ అర్వింద్ కుమార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్బంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన వారు రామప్ప దేవాలయ శిల్పకళ, నిర్మాణ శైలి చూసి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం వారు దేవాలయ సౌందర్యాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి ప్రాచీన కళా సంపదను సంరక్షించడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక అధికారుల కృషిని కొనియాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిఈ రాక్ భాస్కర్, ఏఎస్ కల్యాణ్ , డిఈ కన్స్ట్రక్షన్ ఎం ఆర్ టి సదానందం, ఎడిఈ ఆపరేషన్ ములుగు వెణుగోపాల్, వెంకటాపూర్ సబ్ఇంజినీర్ సాంబరాజు, మరియు వెంకటాపూర్ విద్యుత్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ ఎండి బడే సాబ్



**అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి** : ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు కల్పించిన జిల్లా పోలీసులు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరామ్, ఏఎస్సై శంకర్ మరియు సిబ్బంది ఉన్నారు.

## హరిహర క్షేత్రానికి చేరుకున్నారు అయ్యప్ప స్వాములు



**అక్షర విజేత, చేవెళ్ల** : శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సంగారెడ్డి జిల్లా గుంతపల్లి గ్రామానికి చెందినటువంటి శ్రీరామ్ జంగయ్య గౌడ్ ధర్మపత్ని వినోదమ్మ పాదయాత్ర చేస్తున్న స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయించారు అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించారు. శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట అంజనేయ స్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్పస్వామి సన్నిధి వరకు మహా పాదయాత్ర సాగుతుంది బుధవారం చాగలమర్రి హరిహర క్షేత్రానికి చేరుకున్నారు ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కార్తిక మాసంలో ఉపవాసం చేసిన ప్రతులు చేసిన అన్నదానాలు చేసిన అద్భుతమైన ఫలితాలు ఉంటాయని చెప్పారు వినోదమ్మ కి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అష్టైశ్వర్యాలు సిద్దించ దేయాలని మనసా వాచా కోరుకుంటూ దీక్షాపరులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురుస్వామి మురళి గౌడ్ స్వామి లక్ష్మణ్ సేఠ్ స్వామి మహేందర్ గౌడ్ స్వామి శ్రీనివాస్ గౌడ్ స్వామి వెంకటస్వామి ఊరెళ్ళ రాంప్రసాద్ స్వామి తదితరుల స్వాములు పాల్గొన్నారు

## కొమురం భీమ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది పంద్రం శంకర్



**అక్షర విజేత: ఆదిలాబాద్ జిల్లా బ్యూరో** : నిరంకుశత్వానికి, దమనకీతికి ఎదురు నిలిచి ,జల్,జంగల్,జమీన్ నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడి, తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వీరుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా, రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మరియు రాజ్ గోండ్ సేవా సమితి నాయకుల తో కలిసి కొమురం భీమ్ విగ్రహం వద్ద కొమురం భీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అస్తిత్వ పోరాటాలకు, కొమురం భీమ్ ప్రతీక అని, కొమురం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తి గా తీసుకొని ఆదివాసీ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న, బోడ్ దివాకర్ అధ్యక్షులు దుర్వ విశ్వనాథ్ రావు, ఉపాధ్యక్షులు కుర్వే రామన్న, బోడ్ మండల అధ్యక్షులు తొడసం గోపాల్, అధ్యక్షులు కనక అమృత్ రావు, ఉపాధ్యక్షులు మండాడి మోహన్, సలహా దారులు మండాడి రాము, సభ్యులు ఆత్రం మోహన్, మడవి కృష్ణ పాల్గొన్నారు.

## కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప



ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా





**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప)** : వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు .ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ లోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారికి శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . వైగ్డ్ ఇరువురు మాట్లాడుతూ నా రిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు . ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు .రామప్ప చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు.సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఆకిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు.జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు నిచ్చారు.రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు . ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామలింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు . రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ లు సదానందం , భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## వృద్ధురాలి హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన హుజూర్నగర్



జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** : ముగ్గురు నిందితుల అరెస్ట్. రూ.3 లక్షల 60 వేల విలువైన బంగారం స్వాధీనం. నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు అరెస్టు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఎస్పీ వెంట హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు మరియు సిబ్బంది ఉన్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఈ నెల 14వ తేదీ రాత్రి హుజూర్నగర్ పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ వెనుక ఇల్లు గల చెన్న అనసూర్యమ్మ భర్త నాగేశ్వరరావు (లేట్), వయస్సు:60 సం//లు, కులం:పద్మశాలి, నివాసం: హుజూర్ నగర్ టౌన్ అనే ఒంటరి వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందినది అని వచ్చిన సమాచారం పై హుజూర్నగర్ పోలీస్ సిబ్బంది వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు అధికారి హుజూర్నగర్ ఎస్ఐ శవ పంచనామా చేసే సమయంలో శరీరం పై రక్తపు గాయం గుర్తించారు అదే సమయంలో ఆమె పెట్ట కొడుకు చెన్న వేణు వారణాసి వంట పనికి వెళ్లి వచ్చిన తర్వాత అతని వద్దనుంచి నమోదు చేసి మరియు సాంకేతిక సమాచారం సేకరించి హత్య, దొంగతనం కేసుగా నమోదు చేసి హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 208/2025, సెక్షన్ 61(2), 103(1),305 ఆఫ్ బీఎన్ఎస్ 3(5) బిఎన్ఎస్ చట్టం ప్రకారం హత్య, దొంగతనం కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ అధికారి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. సంఘటన జరిగిన స్థలంలో అన్నీ మార్గాలను సాకేతికంగా కోణంగా దర్యాప్తు చేయగా ఇద్దరు వ్యక్తు అనుమానాస్పదంగా కనిపించడం జరిగినది, ఈ ఇద్దరు హుజూర్నగర్ పట్టణంలో నివాసం ఉన్న లింగం సతీష్ గా గుర్తించడం జరిగినది. ఇతను మృతురాలుకు పరిచయం ఉన్న వ్యక్తి సతీష్ మృతిరాలు వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లిస్తున్నాడు అని గుర్తించము, ఈ క్రమం లో ఆమె వద్దకు అప్పుడప్పుడు సతీష్ వెళ్లి వస్తున్నాడు. వృద్ధురాలు ఒంటరిగా ఉండడం గమనించి ఏ 1 లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు మైనర్ బాలుడు వారి పథకం ప్రకారం తేదీ 14/15.10.2025 రోజు రాత్రి లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు అయిన మైనర్ బాలుడు కలిసి అనసూర్యమ్మ ఇంటికి వెళ్ళి మద్యం ఇచ్చి త్రాగిన పత్తులో ఉన్న ఆమెను రాత్రి అందాజ 01.00 గంటల సమయములో లింగం సతీష్ ఆమె నోరు మరియు ముక్కు చేతులతో మూయగా, సాగర్ ఆమె రెండు కాళ్ళను గట్టిగా పట్టుకుని, ఆమె ఊపిరాడక చనిపోయిన తరువాత ఇద్దరు ఏ 1 లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు మైనర్ బాలుడు ఆమె చెవులకు గల బంగారు దిద్దులు, మాటీలు, ఆమె బొడ్డు సంచిలోగల బంగారు ఉంగరం మరియు నాను తాడు( బనరు గొలుసు) లను దొంగిలించి, గతములో సతీష్ ఆమె వద్ద అప్పుగా తీసుకున్న రూ. 50,000/- ప్రామిసరీ నోట్ ను కూడా బీరువాలోనుండి దొంగిలించి తీసుకుని వెళ్ళి లింగం మౌనిక కు చూపించి ఆమె సలహా ప్రకారముగా సతీష్ బంగారాన్ని విజయవాడ తీసుకుని వెళ్లి, వస్తువులను కరిగించి తీసుకుని వచ్చి తమ వద్ద ఉంచుకున్నారు. దర్యాప్తు లో భాగంగా నమ్మదగిన సమాచారంపై హుజూర్నగర్ పట్టణంలో ఏ 1) లింగం సతీష్, ఏ 2) లింగం మౌనిక, ఏ 3) మైనర్ అనే ముగ్గురు నిందితులను మంగళవారం సాయంత్రం దర్యాప్తు అధికారి పోలీస్ బృందం అదుపులోకి తీసుకోవడం జరిగినది. విచారించగా నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. కేసులో ఏ 1) లింగం సతీష్, ఏ 2) లింగం మౌనిక ఇద్దరు నిందితులు మరియు ఏ 3 ) మైనర్ ను అరెస్ట్ చేసి వారినుండి ఒక చిన్నబంగారు ముద్ద మరియు చిన్నబంగారు కడ్డి విలువ సుమారు రు.3,60,000/- గల వాటిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపడం జరిగినది.త్వరితగతిన కేసును దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు అని ఎవరు కూడా నేరాలకు పాల్పడవద్దని సూచించారు.

**నిందితుల వివరాలు:**

1) లింగం సతీష్, వయసు: 40 సం.రాలు, వృత్తి: సుతారి మేస్త్రీ, నివాసం: ధాన్యం బజార్, హుజూర్నగర్ టౌన్ మండలం

2) లింగం మౌనిక, వయస్సు: 35 సం, నివాసం: యాదవుల బజార్, హుజూర్నగర్ టౌన్ మండలం,

3 ) మైనర్ బాలుడు వయస్సు:16 సం//లు ,, వృత్తి: కూలీ , స్వస్థలం: భద్రాచలం గ్రామం %మ% మండలం, ప్రస్తుతం: హుజూర్ నగర్ టౌన్.

**స్వాధీనపు సొత్తు:**

ఒక చిన్న బంగారు ముద్ద( బిళ్ళ), 2. చిన్నబంగారు కడ్డి విలువ సుమారు రు.3,60,000 2 సెల్ ఫోన్స్. ఈ కేసులో నిందితులను పట్టుబడి చేయడంలో బాగా పనిచేసిన దర్యాప్తు అధికారి హుజూర్ నగర్ సిఐ జి. చరమంద రాజు, కానిస్టేబుల్ డి. నాగరాజు, కానిస్టేబుల్ జి. శంభయ్య సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఎంతో చాకచక్యంగా పట్టుబడి చేసినందుకు వీరికి రివార్డు అందించి ఎస్పీ అభినందించారు.

## బిహార్ ఎన్నికలను - మతమే నిర్ణయిస్తుందా!?



బిహార్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ ఎన్నికలు నవంబర్ 6 మరియు 11 తేదీల్లో జరగనున్నాయి. 243 సీట్లకు పోటీ ఉంటుంది. ఎన్డీఏ - ఇండియా కూటముల మధ్య తీవ్ర పోరు ఉండనుంది. ఎన్డీఏలో బీజేపీ, జేడీ(యూ) ప్రధాన పార్టీలు కాగా, ఇండియా కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్ కీలకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ముస్లిం ఓట్లు నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశాలున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో రోజు రోజుకు మార్పులు అతి వేగంగా మారుతున్నాయి. ఫలితాలు ఇలాగే వస్తాయి అని చెప్పలేం. ఇప్పటికే విపక్షాల నేత రాహుల్ గాంధీ "ఓటు చోరీ " ఆరోపణలు దేశ దృష్టిని, ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. ముస్లిం సమాజం ఓట్లు ఎటు వెళ్తాయో చెప్పలేం. ఈ విషయంలో సలావుద్దీన్ ఒవైసీ శకుని పాత్ర ను కూడా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**బిహార్ ముఖ చిత్రం:**

బిహార్ జనాభా సుమారు 13 కోట్లు. అందులో ముస్లిం జనాభా 17.7 శాతం. ఇది దాదాపు (2.3 కోట్ల మంది.) ఉత్తర బిహార్‌లో 70 శాతం ముస్లింలు నివసిస్తున్నారు. సీమాంచల్ ప్రాంతం కీలకం. కటిహార్, పుర్నియా, అరారియా జిల్లాల్లో ముస్లిం జనాభా 40 శాతం వరకు పెరిగింది. కిషన్‌గంజ్ జిల్లాలో 68 శాతం ముస్లింలు ఉన్నారు. 87 నియోజకవర్గాల్లో 20 శాతానికి మించి ముస్లింలు ఉన్నారు. ఈ ఓట్లు 80 సీట్లలో ప్రభావం చూపే అవకాశం ఉంది. ముస్లింలు పేదరికం, నిరక్షరాస్యతతో వెనకబడ్డారు. వారిలో 73 శాతం పస్మందా ముస్లింలు. ఇవి వెనకబడిన వర్గాలు. ఈ వర్గం నుంచి రాజకీయ ప్రాతినిధ్యం తక్కువ. చరిత్రలో ముస్లిం ప్రాతినిధ్యం తక్కువగానే ఉంది. 1952 నుంచి 2020 వరకు 17 ఎన్నికల్లో 390 మంది ముస్లిం శాసనసభ్యులు మాత్రమే ఎన్నికయ్యారు. ఇది మొత్తం 7.8 శాతం మాత్రమే. 1985లో ఉమ్మడి బిహార్‌లో 34 మంది ఎన్నికయ్యారు. అప్పుడు 10 శాతానికి మించింది. అది మొదటి మరియు చివరి సారి. 2020లో 243 సీట్లలో 19 మంది మాత్రమే. పస్మందా ముస్లింల నుంచి 2020లో ఐదుగురు మాత్రమే ఎన్నికయ్యారు. నలుగురు ఏఐఎంఐఎం నుంచి, ఒకరు ఆర్జేడీ నుంచి. వారు తర్వాత పార్టీలు మారారు. ముఖ్యమంత్రి పదవి ఒక్కసారి మాత్రమే వచ్చింది. అబ్దుల్ గఫూర్ 1970లో ముఖ్యమంత్రి అయ్యారు. కానీ రెండేళ్లు కూడా కొనసాగలేదు. ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి పదవి కూడా రాలేదు. మంత్రి పదవులు నాలుగు లేదా ఐదుగురికి మాత్రమే దక్కాయి. స్పీకర్, చైర్మన్ పదవులు కొందరికి వచ్చాయి. కానీ గత నాలుగు దశాబ్దాలుగా ప్రాధాన్యత తక్కువగా ఉంది. ప్రస్తుత ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థులు తక్కువ. బీజేపీ ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా టికెట్ ఇవ్వలేదు. జేడీ(యూ) నాలుగు సీట్లలో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టింది. ఎన్డీఏ మొత్తం ఐదుగురు ముస్లిం అభ్యర్థులు. వీరిని ముస్లిం మెజారిటీ సీట్లలోనే నిలబెట్టారు. ఆర్జేడీ 143 అభ్యర్థుల లిస్ట్‌లో 18 మంది ముస్లింలు ఉన్నారు. ఏఐఎంఐఎం 25 అభ్యర్థులను ప్రకటించింది. అందులో ఎక్కువ మంది ముస్లింలు. కాంగ్రెస్, జేడీ(యూ), ఎల్‌జేపీ ముస్లిం అభ్యర్థుల సంఖ్యను తగ్గించాయి. మొత్తం ముస్లిం ప్రాతినిధ్యం జనాభాకు సరిపడదు.దాదాపు అన్ని పార్టీలు ఏలాంటి మినహాయింపు లేకుండా ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయి. ఓటర్ లిస్ట్ డిలీషన్ కూడా ఇక్కడ పెద్ద సమస్య గా ఉంది. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో 65 లక్షల ఓట్లు తొలగించారు. అందులో ముస్లింలు 24.7 శాతం. (ఇది సుమారుగా 16 లక్షలుగా ఉంటుంది.) మహిళలు 16 లక్షల మంది మిస్సింగ్. సీమాంచల్ ప్రాంతంలో ఎక్కువ ప్రభావం కనిపిస్తుంది. ధాకా నియోజకవర్గంలో 80,000 ముస్లిం ఓట్లు తొలగించే ప్రయత్నాలు జరిగాయి. బీజేపీ ప్రమేయం ఉందని ఆరోపణలు అయితే సోషల్ మీడియాలో వస్తున్నాయి. ఇంత వరకు ఎలక్షన్ కమిషన్ నిర్ధారించ లేదు. పైగా ఈ వాదాన్ని తిరస్కరిస్తుంది కూడా. మతం డేటాను మేము ట్రాక్ చేయము అంటుంది. కానీ ముస్లిం సమాజంలో భయాలు మాత్రం పెరిగాయి. ఇది ఎన్నికల ఫలితాలను ఎంత మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. ముస్లిం వోటింగ్ ప్యాటర్న్ వేగంగా మారుతున్నాయి. గతంలో మై (ముస్లిం-యాదవ్) కాంబినేషన్ ఆర్జేడీకు బలాన్ని ఇచ్చింది. 1990లో లాలూ ప్రసాద్ యాదవ్‌కు సపోర్ట్ బాగానే దొరికింది. ఇప్పుడు ముస్లింలు మాత్రం బీజేపీకి వ్యతిరేకం అని ప్రీ ఎలక్షన్ సర్వే సంస్థలు చెపుతున్నాయి. నిజానికి బీజేపీ ముస్లిం జనాభా ఓట్లను ఏమాత్రం ఆశించటం లేదు కూడా. కనుక ఇక్కడ ముస్లింలు ఆర్జేడీ, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. సీమాంచల్‌లో ముస్లింల కులాలు, భాషలు, ఇస్లామిక్ మూవ్‌మెంట్ల ప్రకారం విభజన ఉంటుంది అంటున్నారు. ఏఐఎంఐఎం, ప్రస్తుతం మీడియాలో వస్తున్న వార్తలను బట్టి ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ థర్డ్ ఫ్రంట్ అయ్యే అవకాశం కూడా బాగా కనపడుతుంది. ముస్లింలు కమ్యూనల్ హోస్టిలిటీ, వెల్ఫేర్, ప్రాతినిధ్యం కోసం ఓటేస్తారు. 40-60 స్వింగ్ సీట్లలో వారి ఓట్లు కీలకం అయ్యే అవకాశం కనపడుతుంది. లేటెస్ట్ సర్వేలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఒక పోల్‌లో ఎన్డీఏ మరియు ఇండియా మధ్య 1.6 శాతం తేడా. ఎన్డీఏ ముందంజలో ఉంది అంటుంది. మరో సర్వేలో ఎన్డీఏ ఫ్రంట్‌రన్నర్. తేజస్వి యాదవ్ పిడిఏ (పస్మందా, దళిత, ఆదివాసీ) స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. ముస్లిం ఓట్లు ఇండియాకు అనుకూలం. కానీ వోటర్ డిలీషన్ ప్రభావం ఉండవచ్చు. ఎన్డీఏ తన కోర్ వోటర్లపై దృష్టి పెట్టింది. యాదవ్, ముస్లిం అభ్యర్థులను తగ్గించింది. స్టార్ క్యాంపెయినర్లు 44 మంది. ఇండియా కూడా ఉత్సాహంగా ప్రచారం చేస్తోంది. మొత్తానికి ముస్లిం సమాజంలో అసంతృప్తి పెరుగుతోంది. సెక్యులర్ పార్టీలు వారిని ఉపయోగించుకుంటున్నాయి. ప్రాతినిధ్యం తక్కువ. వెల్ఫేర్ స్కీములు ఇబ్బడిముబ్బడిగా ప్రకటించినా ... అవి సరిగ్గా అమలు అవుతున్న రుజువులు లేవు. ఓటు డిలీషన్ భయాలు కూడా బాగానే ఉన్నాయి.ఈ భయం ముస్లిం ఓట్లను ఏకీకృతం చేస్తుంది. ఈ సందర్భంగా ఏఐఎంఐఎం వంటి పార్టీలు కొంత మేరకు ప్రయోజనం పొందవచ్చు. కానీ అదే జరిగితే ఇండియా కూటమికి నష్టం. మొత్తంగా ముస్లిం ఓట్లు ఎన్నికల ఫలితాన్ని మార్చేస్తాయి అనే అభిప్రాయం ఎక్కువగా కనపడుతుంది. బిహార్ రాజకీయాలు మరిన్ని మలుపులు తిరగనున్నాయి. అందరూ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో కార్తిక మాసం పూజలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** : కార్తీక మాసం మొదటి రోజు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి యున్న శ్రీ సత్యసాంభ శివ స్వామి వారికి దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళ కార్తీక మాసంలో విశేషమైన ఆకాశ దీప పూజ నిర్వహించారు.కార్తీక మాస వ్రత కథను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణ పల్లి మురళీధర్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్, గోపారపు రాజు,అశోక్ మిత్రా,స్వరూప రాణి,జలంధర్ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష

ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు తనిఖీలు

పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురిలో ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానాలి మరియు మరో నలుగురికి జరిమానాలి సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాంతెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అయిదుగురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని ఈరోజు కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి 01 రెండు రోజుల జైలు శిక్ష మరియు %=०%.2000 జరిమానా, మరో నలుగురికి కలిపి రూ.4,000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు పోలీసులు చేసే వాహన తనిఖీలకు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు

# పిడికిళ్లు ఎత్తితే సంకెళ్లు వేస్తారా?



ఒక వైపు అధికార కాంగ్రెస్ 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' తమ 7వ గ్యారెంటీగా నిత్యం ప్రకటిస్తుండగా, మరోవైపు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో 'ప్రజాస్వామిక హక్కుల'పై ఆంక్షలు విధించడం తీవ్ర చర్చకు దారితీస్తున్నది. చదువుతూనే పోరాటాలకు ఊపిరులూదిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతం. నాటి వందేమాతరం ఉద్యమం నుంచి మలి తెలంగాణ ఉద్యమం దాకా ఓయూ గడ్డ ముఖ్య భూమిక పోషించింది. ఉమ్మడి ఏపీలో ఇలాంటి నిషేధాజ్ఞలు విధిస్తే మలిదశ తెలంగాణ ఉద్యమం మహోధృతంగా రూపాంతరం చెందేదా ? ఒక్కసారి ఆలోచించండి. శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు. ఈ విషయం అధికారులు, పాలకులు గుర్తెరగాలి. సమాజ ప్రగతికి పట్టుకొమ్మ విద్య. అందుకే విద్యాలయాలు ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం సమస్యల వలయంలో చిక్కుకున్న వర్సిటీలను ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతించాల్సిందే. కానీ, ఓయూలో విద్యారంగ సమస్యలపై విద్యార్థుల గొంతు ఎత్తడమే (నిరసనలు, నినాదాలు, ఆందోళనలు నిషేధం), వర్సిటీ కలిసి చర్చలుంటారుని ఓయూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. ఇది సీఎం రేవంత్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే కీలక విద్యాశాఖ ఆయన వద్దే ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, వసతిగృహాల్లో సమస్యలు బలంగా తిష్ఠ వేశాయి. ప్రభుత్వం గత, ప్రస్తుత బడ్జెట్‌లో సైతం వర్సిటీలకు అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం గమనార్హం. అంతేకాకుండా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు అంశం అటకెక్కింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం ప్రతి డిపార్ట్ మెంట్‌లో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఒక ప్రొఫెసర్ పోస్టులుండాలి. కానీ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా (వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం) వర్సిటీతో కలుపుకొని మొత్తం 12 వర్సిటీల్లో 70 శాతం బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేదు, అరకొర వేతనాలతో వారు కుటుంబాలను పోషించుకునే దుర్భర పరిస్థితి ఏర్పడింది. సీనియర్ ఫ్యాకల్టీ లేకపోవడంతో పరిశోధనలు ముందుకు సాగడం లేదు. మౌలిక వసతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు, బ్లేడ్లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ సమస్యల ప్రభావం చదువులపై పడుతున్నది. 'పట్టాలు పొందే సంగతేమో గానీ, సురక్షితంగా బయటపడితే చాలన్నట్లుగా' పలు హాస్టళ్లలో పరిస్థితి దాపురించింది. పరీక్షా ఫీజులు అమాంతంగా పెరిగాయి. విద్యార్థుల స్కాలర్‌షిప్ మంజూరులో కూడా అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ప్రైవేటు వర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలుచేయడం లేదు. తక్షణమే వర్సిటీలను ప్రక్షాళన చేయాలని సూచిస్తూ ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ప్రభుత్వానికి తమ నివేదికను సైతం అందించింది. హక్కుల కోసం ఉద్యమిస్తే దిక్కారం విద్యార్థులను అరెస్టు చేయించడం బాధాకరం. గ్రంథాలయాల్లో సమస్యలు పేరుకుపోయాయి. పరిసరాల్లో రక్షణ కొరవడింది. పైగా 'పేర్చిన' సమస్యలను పరిష్కరించాలంటూ.. 'భారత రాజ్యాంగం'లోని ఆర్టికల్-19ను లోబడి శాంతియుత మార్గంలో పలుమార్లు విద్యార్థులు నినదించారు, నిరసన తెలిపారు. ఇదేనా 'ప్రతీకారం ప్రభావం' అవుతుంది? చదువుతూ పోరాడటం తప్పా? నిరసిస్తే సంకెళ్లు వేస్తారా? ఇటీవల నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2024 కింద కేంద్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన ఓవరాల్ విభాగం జాబితాలో వందేళ్ల చరిత్ర కలిగిన ఓయూ 70వ స్థానానికి దిగజారిన విషయం తెలిసిందే. సమస్యలు పరిష్కరించమని వినతులు 'బీసీకిచ్చినా'.. ఆ 'మూసీకిచ్చినా ఒక్కటే' అని దివంగత కవి అలిశెట్టి ప్రభాకర్ ఓ సందర్భంలో మినీ కవిత రాశారు. ఇప్పుడు అది అక్షరమని ప్రస్తుత వీసీ నిరూపించాల్సిన అవసరం ఉన్నది. ఓయూ ప్రాంగణంలోని కళాశాలలు, విభాగాల పరిసరాల్లో ధర్నాలు, ఆందోళనలు, నినాదాలు నిషేధమంటూ జారీచేసిన ఉత్తర్వును తక్షణమే రద్దుచేయాలి. తన ప్రమాణ స్వీకారం రోజునే 'ప్రగతి భవన్' కంచెలు తొలగించి 'ప్రజాపాలన'ను ప్రారంభించామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సీఎం రేవంత్ ఈ అంశంపై స్పందించి, ఇలాంటి అప్రజాస్వామిక చర్య పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలి. లేకుంటే న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు మహోద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి అనివార్యం అవుతుంది.

# బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..? ప్రయోజనాలు కలగాలంటే ఎంత తాగాలి..?



వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.

**మోతాదు మించకూడదు..**

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

**పొట్టలోని అసౌకర్యానికి..**

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

**శిరోజాలు, చర్మానికి..**

బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది.

# దక్షిణాది గొంతు నులుముతున్న డీ లిమిటేషన్



ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని 'ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్' అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు. 'జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!' అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు. నేడు 'ఆదాయం కొద్దీ జీఎస్టీ- జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ' అంటూ%౫% 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్త్ఇండియా పాలకులు. నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నాయి దక్షిణ భారత రాష్ట్రా లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో 'డీ లిమిటేషన్' అంటే, జనాభా ప్రాతిపదికన 'ఎంపీ' సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష. ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్త్ఇండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి %-% బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, 'నవరత్న' హోదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్త్ఇండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నాయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్. డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్త్ఇండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. 'దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు' అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్త్ఇండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ - పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు. నేటి నార్త్ఇండియా పాలకులు గూడ 1.'హిందూత్వ' నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా 'ప్రాంతీయ పార్టీల ముక్త భారత్' లక్ష్యంతో దూసుకువెళ్తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు. అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్త్ఇండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్త్ఇండియా పాలకులారా.. ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖ్యంగా 'డీ లిమిటేషన్ ప్రక్రియను' జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి. తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు 'బలూచిస్థాన్' విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్త్ఇండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మాదిగ బిడ్డలపై మనసులేని సర్కార్



ఎస్సీల సంక్షేమ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు ఏడాదిన్నర పాలనా కాలంలో ఎస్సీల సంక్షోభ రాష్ట్రంగా మార్చింది. తరతరాలుగా వెంటాడుతున్న వివక్ష, అణచివేత, అసమానత, అందుబాటులో లేని విద్య వెరసి సామాజిక, రాజకీయ, ఆర్థికరంగాల్లో ఎస్సీలు వెనుకబాటుతనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాలుగా పోరాటాలు సాగాయి. ఉమ్మడి ఏపీలో ఎస్సీ సబ్‌ప్లాన్ అడుగు ముందుకు పడని దుస్థితి. పేరుకే బడ్జెట్‌లో కొండంత నిధుల కేటాయింపులున్నా, ఆచరణలో అవి రవ్వంతైనా ఖర్చుకాకపోయేటివి. పైగా ఆ నిధులను పక్కదారి పట్టించేవాళ్లు. ఖర్చంతా కేవలం కాగితాలపైనే. దళితులపై ప్రేమంతా మాటల్లోనే. ఇదీ%౫% ఎస్సీలను నాటి పాలకులు వంచిస్తూ వచ్చిన తీరు! అదే ఆనవాయితీని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ కొనసాగిస్తున్నది! 2023 నవంబర్‌లో ఎస్సీల గురించి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీల అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలపై హామీ ఇచ్చారు. పాలనలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర పూర్తవుతున్నా నేటికీ ఎస్సీ అభివృద్ధి శాఖకు కనీసం మంత్రిని కూడా నియమించని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నది. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం 2017 పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి ఆ శాఖలను తన దగ్గరే పెట్టుకొని ఈ ఏడాది కాలంలో ఏ ఒక్కరోజు కూడా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించలేదు. ఎస్సీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. ఇది ప్రజా ప్రభుత్వమని గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి అటు అధికారులతో, ఇటు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమీక్షించడం పూర్తిగా మర్చిపోయి సంక్షేమాన్ని సంక్షోభంగా మార్చివేసింది. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం రూ.33,127 కోట్లు కేటాయించింది. డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా రూ.23,303 కోట్లు మిగిలిపోయాయి. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.17,056 కోట్లు కేటాయించగా, డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.6,766 కోట్లు ఖర్చుచేసింది. రూ.10,299 కోట్లు మిగిలిపోయాయి. ఆ మిగిలిన నిధుల సంగతిని మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో వెల్లడించలేదు. ఖర్చు చేయంగా మిగిలిన నిధుల సంగతేమిటని ఎస్సీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసలు కేటాయించిన నిధులు రూ.26,615 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై నిజాలు దాచి దళితులను మోసం చేసింది. 2024-25 బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి కేవలం 2 కోట్లు కేటాయించి, దళిత డిక్లరేషన్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం' ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామన్న రూ.12 లక్షలు ఏ విధంగా ఇస్తారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలి. 2025-26 బడ్జెట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదు! 15 నెలల నుంచి కార్పొరేషన్‌లో ఎలాంటి నిధులు లేవు. రాష్ట్రంలో అన్ని విభాగాల నుంచి ఎన్ని నిధులు ఖర్చయ్యాయి. మరి ఎందుకు ఎస్సీల నిధులు మిగతా శాఖల నిధుల కంటే ఎందుకు తక్కువనో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పథకం ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నదో తెలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 నెలల నుంచి పాలనలో మా ఎస్సీ వర్గాల ప్రజలు గుర్తుకురాలేదా? తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా రక్షణ కల్పించారు. ఏదైనా ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు పూర్తిగా ఖర్చుగాని పక్షంలో ఈ చట్టం ప్రకారం వాటిని తర్వాతి సంవత్సరానికి కచ్చితంగా బదలాయింపు చేసేలా నిబంధనలు తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా సత్వర అభివృద్ధిని సాధించేందుకు తనదైనరీతిలో పాలన కొనసాగించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు భద్రత పొందడమే లక్ష్యంగా, గత చట్టానికి భిన్నంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి (ప్రణాళిక, కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2017ను పకడ్బందీగా రూపకల్పన చేశారు. ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం రాష్ట్రం మొత్తం ప్రగతి పద్దు వ్యయంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు నిధులను కేటాయిస్తున్నది. నిధుల ఖర్చుకు గత చట్టంలో 10 ఏండ్ల కాల పరిమితి ఉండగా, తెలంగాణ చట్టంలో దానిని తొలగించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.1,08,754.54 కోట్లను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కేటాయించడం మరో విశేషం. అక్షరాలా లక్ష కోట్లు.. ఎస్సీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది! చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత కుటుంబానికి రూ.10 లక్షల సహాయం నూరు శాతం గ్రాంట్‌గా అందించింది. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించనవసరం లేదు. ఈ గ్రాంట్ దళితులు తమకు నచ్చిన, ఇష్టం వచ్చిన ఉపాధిని ఎంచుకొని, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రభుత్వం అండదండగా నిలిచింది. ఈ క్రమంలో వేలాది కుటుంబాలకు దళితబంధును మంజూరు చేసింది. మరో 1.30 లక్షల మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళితబంధును రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, గత బడ్జెట్‌లో కాని, ఈ బడ్జెట్‌లో కాని దళిత బంధుకు నిధులు కేటాయించకపోవటంతో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దళిత బంధు పథకం కింద కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకూ 50 వేల మంది లబ్దిదారులకు 5 వేల కోట్ల రూపాయలను అందించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి 17,700 కోట్లు కేటాయించింది. రెండవ విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం దళితబంధు పథకాన్ని అమలుచేసింది. ప్రభుత్వం ఇచ్చే లైసెన్స్‌లలో దళితులకు 15 శాతం రిజర్వేషన్లు కూడా అమలుచేసింది. ఫర్టిలైజర్ షాపుల కేటాయింపులో, హాస్పిటల్ హాస్టల్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో, మెడికల్ షాపుల కేటాయింపుల్లో రిజర్వేషన్ అమలుచేసింది. రాష్ట్రంలో కేటాయించిన 2,616 వైన్ షాపుల్లో 261 షాపులు దళితులకు కేటాయించింది. కేసీఆర్ ప్రభుత్వం రూ. 147 కోట్లు ఖర్చు చేసి ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని' నెలకొల్పింది. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద రూ.20 లక్షల ఆర్థికసాయం అందించింది. దళితుల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకూ విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. షెడూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రగతినిధి చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం అమలుపరిచింది. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా వర్ధిల్లాయి. కానీ, నేడు ఆ పరిస్థితి కనుమరుగైంది.



# చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు: కేంద్రం స్పష్టీకరణ

సరిహద్దుల్లో చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోసారి మండిపడింది. తమ భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. కాగా, సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతుంటే.. చైనా మాత్రం కవ్వింపులకు పాల్పడుతోంది. లఢఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీల ను ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా..? అంటూ అడిగారు. ఈ ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించారు. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు.

# జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు. ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..? ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!!

మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది. పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు. నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు. మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర. దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు. మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు. అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."


తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్చ.. పెరగదు. పెరగకూడదు. లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.." మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.



"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర. రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు. ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది. వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు. 'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..' రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు. వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు. అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు. నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు.. మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు.. రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి. రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు. అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!


పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది. అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి. దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి! కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో.. ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు. వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ.. వెనక అలికిడి.. చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.


# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల


జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. 'నువ్వే రక్షించాలి మురారిదేవా..' అంటూ బావురుమన్నాడు.

"ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు.

ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. 'పోయి మురారికి చెప్పుకోండి!'

అనడమేంటి..?

ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!! మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది.

పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు.

నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు.

మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!" చెబుతూ ఆగాడు శుక్ర.

దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు.

మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు.

అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

"ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది.."

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

"ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??"

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

"తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది.."

తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్చ.. పెరగదు. పెరగకూడదు.

లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

"ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??"

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

"కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని.."

మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.

"మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను.."

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

"శుక్రా.. ఓ సందేహం.."

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

"ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?"

అప్పుడు నవ్వాడు శుక్ర.

"చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో.."

నోరు తెరిచాడు.

'ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!'

"రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??"

"నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా.."

నిష్క్రమించాడు శుక్ర.

రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు.

ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది.

వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళు ల్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు.

'ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..'

రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు.

వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు.

అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు.

నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు..

మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

"మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా.."

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

'అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు' అని.

రుద్రమదేవి %-% వీరభద్రుల వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో వారి వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు..

రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి.

రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు.

అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

"చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి.."

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!

పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది.

అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న 'వాద్యరత్నావళి' అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి.

దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి!

కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో..

ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు.

వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. 'తిన్నావా తినలేదా?' అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ..

### వెనక అలికిడి..

చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

## మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె ప్రకటించిన యూఎఫ్‌బీయూ




ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వకపోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

**ఎస్1-ఈ స్కూటర్‌పై రూ.26,750 డిస్కౌంట్**



ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..హోలీ పండుగను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. హోలీ ఫ్లాష్ సేల్‌తో ప్రారంభించిన ఈ ఆఫర్ల కింద ఎస్1 ఈ-స్కూటర్లపై రూ.26,750 తగ్గింపునిస్తున్నది. అలాగే ఎస్1 ఎక్స్‌(జనరేషన్ 2)పై రూ.22 వేలు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. దీంతో ఈ రెండు మాడళ్ల ప్రారంభ ధరలు రూ.89,999, రూ.82,999కి దిగివచ్చాయి. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 17 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. దీంతోపాటు మిగతా ఎస్1 స్కూటర్లపై కూడా రూ.25 వేల డిస్కౌంట్ ఇస్తున్నది. ప్రస్తుతం సంస్థ మూడు రకాల స్కూటర్లను విక్రయిస్తుండగా, ఇవి రూ.69,999 నుంచి రూ.1,79,999 ధరల శ్రేణిలో లభిస్తున్నాయి. వీటితోపాటు కొత్తగా ఓలా స్కూటర్లను కొనుగోలు చేసిన వారికి రూ10,500 వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో రూ.2,999 విలువైన మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్, రూ.14,999 విలువైన వారెంటీని రూ.7, 499కి అందిస్తున్నది. వీటిలో ఎస్1 ప్రోం మాడల్ రూ.1,59,999 నుంచి రూ.1.85 లక్షల మధ్యలో లభించనుండగా, ఎస్1 ప్రో మాడల్ రూ.1,29,999 నుంచి రూ.1,54, 999, ఎస్1 ఎక్స్ మాడల్ రూ.89,999 నుంచి రూ.1,19,999 మధ్యలో ధర నిర్ణయించింది.

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!




బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమి యం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

## ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో హైదరాబాదీ



హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అకిన్ అనలిటిక్స్ సీఈవో, ఫౌండర్ జానకి పులపర్తి.. ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో చోటు దక్కించుకున్నారు. కృత్రిమ మేధస్సుతో నడిచే డ్రోన్లను తయారు చేసే సంస్థకు ఆమె నాయకత్వం వహిస్తున్నారు. రక్షణ, వ్యవసాయం, ఇండస్ట్రియల్స్ రంగాల్లో పరిశోధనలు గావించారు. అలాగే 15 వేల మంది స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు డ్రోన్ల పైలెట్లుగా తీర్చిదిద్దారు.

# రాబోయేది కోతల కాలమే!

**ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు**

**వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు**

**ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే**

**తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి**




రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయింట్లకంట్లైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

**4.7 శాతానికి ద్రవ్యోల్బణం**

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

**బ్యాంకులపైనే ఆధారం**

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్జ్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

**కోతలకు ట్రంప్ సెగ**

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు పడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.

# వామ్మో బంగారం ధర ఇంత పెరిగిందా మహిళలకు దిమ్మదిరిగే షాక్











బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది.

1 / 5

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

2 / 5

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

3 / 5

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

4 / 5

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

# సెన్సెక్స్ 1,05,000?



**ఈ ఏడాది డిసెంబర్‌కల్లా చేరవచ్చు**

**మోర్గాన్ స్టాన్లీ అంచనా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఉరుముతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు ఒకడుగు ముందుకు, నాలుగడుగులు వెనుకకు అన్నట్టున్నాయి. భౌగోళిక-రాజకీయ ఉద్రికత్తలు ఆందోళనల్ని రేకెత్తిస్తుంటే.. మదుపరులు స్టాక్స్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. భారతీయ పరిస్థితులూ ఇందుకు మినహాయింపు కాదు. అయినప్పటికీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఈ ఏడాది ఆఖరుకల్లా లక్ష మార్కును దాటి 1,05,000 వద్దకు వెళ్తుందన్న ఓ తాజా అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నది. అవును.. మోర్గాన్ స్టాన్లీ వేసిన ఈ అంచనా ట్రేడ్ వర్గాల్లో హల్‌చల్ చేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం సెన్సెక్స్ ఉన్న స్థాయితో చూసినైట్టైతే.. మోర్గాన్ స్టాన్లీ అంచనా 41 శాతం అధికం మరి. గురువారం 74వేల మార్కునూ కోల్పోయింది. ఈ క్రమంలో ఏకంగా లక్ష స్థాయిని దాటేస్తుందని మోర్గాన్ స్టాన్లీ చెప్పడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ట్రంప్ టారిఫ్ భయాలతో ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలనే చవిచూస్తున్నాయి. అప్పుడప్పుడు పెరిగినా.. ఆ తర్వాత వచ్చే నష్టాలు ఆ ఆనందాన్ని దూరం చేస్తున్నాయి. అయితే పరిస్థితులన్నీ చక్కబడుతాయన్నట్టుగా మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. దీంతో మదుపరుల్లో కొత్త ఆశలు చిగురించే వీలుందని స్టాక్ బ్రోకర్లు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**74వేల దిగువకు సెన్సెక్స్**

రియల్టీ, ఐటీ, వాహన రంగ షేర్లలో గురువారం భారీగా విక్రయాలు జరగడంతో వరుసగా ఐదోరోజూ సూచీలు నష్టపోయాయి. 200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ 74 వేల దిగువకు పడిపోయింది. చివరకు 73,828.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు కోల్పోయి 22, 397.20 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com